ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

గురువారం 9-04-2026 పేజీలు : 16



## తెలంగాణ జాగృతి స్టేట్ సోషల్ మీడియా సభ్యుడి కుటుంబాన్ని పరామర్శించిన కవిత

**- ఏప్రిల్ 25న నూతన రాజకీయ దిశగా అడుగులు**

గజ్వేల్, 08 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బుధవారం రోజు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పర్యటించారు. తెలంగాణ జాగృతి స్టేట్ సోషల్ మీడియా సభ్యులు సుదర్శన్ గౌడ్ సతీమణి నందిని ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, వారిని పరామర్శించేందుకు కవిత నేరుగా వారి నివాసానికి చేరుకున్నారు.

16 పేజీలో...

# గ్రీన్ కవాతు సభ

## ఏప్రిల్ 14 బ్లూ బ్లాక్ గ్రీన్ కవాతు సభ గోడ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి



ఏప్రిల్ 14 బ్లూ బ్లాక్ గ్రీన్ కవాతు సభ గోడ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు రెవెన్యూ హౌసింగ్ కార్పొరేషన్ సమాచార శాఖ మంత్రివర్యులు తెలంగాణ విద్యార్థి ఉద్యమ రథసారధి డాక్టర్ పిడమర్తి రవన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్ జన జాగృతి మహిళా అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి బూరెల్లి సురేష్ దీూఖీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్ దీూఖీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ అన్న వంశీ వేల్పుల రమేష్ పాల్గొన్నారు

## గజ్వేల్‌లో సీఎం చిత్రపటం

# వివాదం

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో తప్పనిసరి**

**- సర్పంచ్ పత్తి నరసింహులు యాదవ్ హెచ్చరిక**

13 పేజీలో...

## గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

2 పేజీలో...

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ భరోసా
- కైసర్ నగర్, గాజుల రామారం ప్రాంతాల్లో పర్యటన
- మురుగునీటి అవుట్‌లెట్, మంచినీటి సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశాలు

2 పేజీలో...

## ఆదివాసి గ్రామా ప్రజలకు తప్పని తిప్పలు

**బోర్డులకే పరిమితమైన గిరిజన రహదారులు**

**ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని 'ప్రధాని మంత్రి గ్రామ సడక్ యోజన' పనులు!**

16 పేజీలో...



## ఫుట్‌పాత్‌లపై అక్రమాలకు

# అడ్డుకట్ట

- జీడిమెట్లలో కట్టుదిట్టమైన చర్యలు
- పాదచారుల భద్రతే లక్ష్యంగా ఆక్రమణలపై అధికారుల ఉక్కుపాదం
-షాపూర్ నగర్ నుంచి జీడిమెట్ల బస్సు డిపో వరకు ప్రత్యేక డ్రైవ్, ఫుట్‌పాత్‌లపై అక్రమాల తొలగింపు
- పాదచారులకు సౌకర్యం పునరుద్ధరణ

10 పేజీలో...

## జర్నలిస్టుల హెల్త్ క్యాంప్ కు విశేష స్పందన

- కుటుంబ సభ్యులతో తరలి వచ్చిన జర్నలిస్టులు
- ఏప్రిల్ 9వ తేది గురువారం కొనసాగుతున్న జర్నలిస్టుల హెల్త్ క్యాంప్
- ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గం.లవరకురక్త పరీక్షలు నిర్వహించబడును

15 పేజీ



# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సమస్యల పరిష్కారానికి కృషి



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ భరోసా
- కైసర్ నగర్, గాజుల రామారం ప్రాంతాల్లో పర్యటన
- మురుగునీటి అవుట్‌లెట్, మంచినీటి సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశాలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర); గాజుల రామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ బస్తీతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు బుధవారం నిర్వహించిన పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే కైసర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మురుగునీటి అవుట్‌లెట్ సమస్య, మంచినీటి సరఫరా లోపాలు వంటి ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిరుపేదలకు సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యంగా గతంలో ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ ఇండ్లలో మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే సేవరేజ్ నిర్వహణ, వీధి దీపాల సమస్యలను పరిష్కరించామని, మిగిలిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కైసర్ నగర్ బస్తీ అభివృద్ధిపై దృష్టి సారించినట్లు పేర్కొంటూ, గతంలో బాచుపల్లి లింక్ రోడ్ ఏర్పాటు చేసి ప్రాంత అభివృద్ధికి పునాది వేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కొత్త రహదారి నిర్మాణంతో మరింత అభివృద్ధి సాధ్యమైందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు, డబుల్ బెడ్‌రూమ్ హౌసింగ్ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## లక్ష్మణ్ నాయక్ తాండలో కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టిన లబ్ధిదారులు

సిర్గాపూర్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 8 :నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలంలోని లక్ష్మణ్ నాయక్ తాండలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తమ కొత్త ఇళ్లలోకి ఆనందోత్సాహాలతో అడుగుపెట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు గృహ సదుపాయం కల్పించడం సమాజ అభివృద్ధికి కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ విట్టల్ నాయక్, కడుపల్ మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, మాజీ సర్పంచ్ విట్టల్ రావు, సిర్గాపూర్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు తుకారం పవర్, ఎస్సీ యువ నాయకుడు జయరాజ్, హనుమంత్, పరశురాం, తుకారాం పాటిల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితురాలికి అండగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

## రూ. 2.75 లక్షల ఎల్ఓసి మంజూరు



మల్హర్, ఏప్రిల్ 08 విజన్ ఆంధ్ర : కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరోసారి నిరూపించుకున్నారు. మంథని నియోజకవర్గం మల్హర్ రావు మండలం నాచారం గ్రామానికి చెందిన సామల లత అనే మహిళకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2,75,000/- విలువైన ఎల్.ఓ.సి మంజూరు చేయించి తన ఉదారతను చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నాచారం గ్రామానికి చెందిన సామల లత గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న బాధితురాలి పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబు ను కలిసి సహాయం చేయాలని కోరారు. వారి విన్నపానికి తక్షణమే స్పందించిన మంత్రి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 2,75,000/- మంజూరు చేయించారు. ఈ మేరకు మంజూరైన ఎల్ఓసి పత్రాన్ని మంత్రి ఆదేశాల మేరకు, వారి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచి, ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందించినందుకు సామల లత కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మరకత లింగ ప్రతిష్ట మహోత్సవానికి మాజీ మేయర్‌కు ఆహ్వానం

- పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో ముఖ్య అతిథిగా పాల్గొననున్న శ్రీమతి కోలన్ నీలా గోపాల్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర); మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని సతీష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే శ్రీ రాజ రాజేశ్వర స్వామి మరకత లింగ ప్రతిష్ట మహోత్సవానికి ఆమెను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. అదే విధంగా పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కూడా పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల ప్రాముఖ్యతపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఆహ్వానం స్వీకరించిన కోలన్ నీలా గోపాల్ రెడ్డి మహోత్సవానికి హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక భక్తులు, కమిటీ సభ్యులు ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

దౌల్తాబాద్,ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) : దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ఉపాధి హామీ, సిఆర్ఆర్ నిధులతో చేపడుతున్న పలు పనులకు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూరంపల్లి గ్రామంలో రూ.5 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. శౌరిపూర్ గ్రామంలో రూ.5 లక్షల సిఆర్ఆర్ నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మాచిన్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ.20 లక్షల ఉపాధి హామీ నిధులతో పనులు ప్రారంభించారు. శేరిల్ల గ్రామంలో రూ.15 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టగా, అంగన్వాడి కేంద్రం నిర్మాణానికి రూ.8 లక్షల ఉపాధి హామీ నిధులను వినియోగిస్తూ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అవసరమైన పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా సంస్థల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సర్పంచులు గంగాధరి స్వప్న స్వామి, జక్కు యశోద, బొక్కల నాగరాజు తో పాటు తిర్మలాపూర్ సర్పంచ్ బందారు లాలు, నాయకులు బుద్ద రమేష్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, రైతన్న, దుబాషి భాస్కర్,యాదగిరి,నర్సింలు, కృష్ణ,భూపాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

## 650 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం!

మల్హర్, ఏప్రిల్ 08 విజన్ ఆంధ్ర : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మల్హర్ రావు మండలంలో అక్రమ నాటుసారా తయారీపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. మండల పరిధిలోని కొండంపేట గ్రామంలో గుడుంబా స్థావరాలు ఉన్నాయన్న ముందస్తు సమాచారంతో కొయ్యూరు పోలీసులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పోలీసులు సుమారు 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 650 లీటర్ల పులగబెట్టిన బెల్లం పానకాన్ని అక్కడికక్కడే కుమ్మరించి ధ్వంసం చేశారు. ఈ అక్రమ దందాకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతూ అక్రమంగా గుడుంబా విక్రయిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి అక్రమ దందాను కొనసాగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.



# మంత్రి ఇలాకాలోనే రోడ్డున పడ్డ కార్మికులు



?మందమర్రి,ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర) సింగరేణిలో తొలగించిన 220 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటం మూడవ రోజుకు చేరుకుంది. బుధవారం మందమర్రి

**- రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్**

మార్కెట్ ప్రాంతంలో కార్మికులు భిక్షాటన చేస్తూ తమ నిరసనను వినూత్నంగా తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే కార్మికులు రోడ్డునపడి రెండు నెలలవుతున్నా స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. టెండర్ల పేరుతో అధికారులు కాలయాపన చేస్తూ12 ఏళ్లుగా పనిచేస్తున్న అనుభవజ్ఞులైన కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా పాత పద్ధతిలోనే కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని,లేనిపక్షంలో ప్రజల మద్దతుతో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు మళ్లీ ఎల్లమ్మ గుడిలో అమ్ముతున్న వైనం

**-ఎంతో భక్తితో సమర్పించిన పట్టు వస్త్రాలు మళ్లీ భక్తులకు అమ్ముతూ మనోభావాలు దెబ్బతీస్తున్నారు**

**- రాష్ట్ర సంచాల జాతుల సంక్షేమం సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాదుల సమ్మయ్య**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 8 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి ఎంతో భక్తితో సమర్పించిన జాకెట్ ముక్కలు భక్తులకు మళ్ళీ అవే అమ్ముతున్నారని రాష్ట్ర సంచార జాతుల సంక్షేమం సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాదుల సమ్మయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవాలయాలలో ఒకటయిన హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రతి సంవత్సరం లక్షలాదిమంది ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటారని,అలాగే అమ్మవారి కి చీరలు జాకెట్ ముక్కలు తువ్వాలలు మరియు పట్టు వస్త్రాలు సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం వరకు అమ్మవారికి సమర్పించిన చీరలు జాకెట్ ముక్కలు పట్టు వస్త్రాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోదేవాలయం సిబ్బంది దేవాలయం ప్రాంగణంలో భక్తులు భక్తితో ఇంటికి తీసుకెళ్లాలని వేలంపాట ద్వారా తక్కువ దరలకు అందించేవారన్నారు. కాని ఎనిమిది సంవత్సరాలనుండి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో టెండర్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టెండర్ ప్రక్రియలో అమ్మవారికి సమర్పించిన చీరలు జాకెట్ ముక్కలు మరియు పట్టు వస్త్రాలు సేకరించి భక్తులకు విక్రయించాలి కాని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో భారతదేశంలో ఏ దేవాలయంలో లేని విధంగా అమ్మవారికి సమర్పించిన చీరలు జాకెట్ ముక్కలు తూవాలలు పట్టు వస్త్రాలు టెండర్ దారు వాటిని సేకరించి తిరిగి మరల అమ్మవారికి సమర్పించడానికి భక్తులకు అమ్ముతున్నారన్నారు. దింతో ఎంతో భక్తితో ఎల్లమ్మ తల్లి దేవాలయానికి వచ్చిన భక్తులకు అమ్మవారికి సమర్పించిన వాటిని మరలా సమర్పించడం జరగడంతో వారి మనోభావాలు దెబ్బ దెబ్బతింటున్నాయని ఆరోపించారు. గత 30సంవత్సరాలుగా కుల కులవృత్తులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న బుక్క అయ్యావారు మరియు దాసరి కులస్తులు ప్రతి జాతరలో పసుపు కుంకుమలు చీరలు జాకెట్ ముక్కలు కోర మీసాలు గుమ్మడి కాయలు అమ్ముకొని జీవనం సాగిస్తున్న మాకు ఈ టెండర్ల ద్వారా ఉపాధి లేకుండా పోయిందన్నారు. దయచేసి ఈ టెండర్లను రద్దు చేసి మా యొక్క కుల వృత్తులను కాపాడాలని స్థానిక మంత్రి పోన్నం ప్రభాకర్ ను కోరారు.

# మొక్కజొన్నకు మద్దతు ధర 2400 ఇవ్వాలి..

**బోనస్ 330 రూపాయలు చెల్లించాలి ..!!**

**ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని అందజేసిన సిపిఐ (ఎం) నాయకులు..**




మరిపెడ, విజన్ ఆంధ్ర :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల తహసిల్దారు కి సిపిఐ(ఎం) ప్రతినిధి బృందం, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.50 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ వివరించారు, ప్రభుత్వ యంత్రాంగం మండలానికి ఒక (1) మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మాత్రమే పెట్టాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నదని, ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని, కనీసం రెండు గ్రామాలకి ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, వారు డిమాండ్ చేశారు, ఈ మొక్కజొన్నలు ప్రతి గింజ కూడా కొనాలని,ప్రభుత్వ సంస్థ అయిన మార్క్ ఫెడ్,హాఖ (హెచ్ ఏ సి ఏ),వంటి సంస్థలతో ద్వారానే కొనాలని, ప్రభుత్వం ఎకరాకి 24 క్వింటాల్ మాత్రమే కొంటామని చెబుతుంది,అలా కాకుండా కనీసం ఎకరాకి 40 క్వింటాలు కొనాలని డిమాండ్ చేశారు, కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా, అధికార యంత్రాంగం ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని వచ్చిన రైతులకు, వాటర్,టెంట్,తార్ పాలు ( పట్టాలు) ఏర్పాటు చేయాలని వివరించారు, ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న, రైతు సంఘం మండల నాయకులు నల్లబోలు లక్ష్మారెడ్డి,సీఐటీయూ నాయకులు తాటికొండ అనంత చారి తదితరులు పాల్గొన్నారు,

# అధికారుల ఆదేశాలు బేకాతర్...

## కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు....

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 8) గ్రామంలో అధికారుల ఆదేశాలను బేఖాతలు చేస్తూ చికెన్ సెంటర్ నిర్వహిస్తూ గ్రామంలో ప్రజలకు త్రీవ ఇబ్బందులు కలిగిస్తున్న, గ్రామ సర్పంచ్ అండతో అధికారుల ఆదేశాలను బేఖాతర చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కు, పంచాయతీ అధికారికి లింగాపూర్ గ్రామ ప్రజలు ఫిర్యాదు బుధవారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడారు కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామంలో మెయిన్ రోడ్ లో జనావాసాల మధ్య ఓ చికెన్ సెంటర్ నిర్వహించడంతో అక్కడికి చేరుకున్న కుక్కలు గ్రామ ప్రజలపై దాడులు చేస్తున్నాయని అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారులు స్పందించి తొలగించాలని నోటీసులు జారీచేసి, గ్రామసభలో కూడా గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసిన, గ్రామ సర్పంచ్ మోరె స్వరూప అండతో చికెన్ సెంటర్ తొలగించకపోవడంతో గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అధికారులు స్పందించి త్వరలో క్షేత్రస్థాయి విచారణ చేసి శాఖ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# చలివేంద్రం ప్రారంభం

వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో
కొడంగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆర్ మధుసూదన్ యాదవ్ గారి తండ్రి. కీర్తిశేషులు ర్యాల పేట రాములు గారి. జ్ఞాపకార్థం త్రాగే మంచినీరు చలివేంద్రం ఏర్పాటుచేయడం జరిగింది కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ లో. కూరగాయల మార్కెట్ లో కూరగాయలు అమ్మేవాళ్లకూ. మరియూ కూరగాయలు కొనే వాళ్లకు. త్రాగే మంచి నీరు లేక ఇబ్బంది పడడం జరుగుతున్నందువలన త్రాగే మంచినీరు ఏర్పాటు చేసిన ,,కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ ఆర్ వాణి శ్రీ మధు సుధన్ యాదవ్ గారి దంపతులు చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , పద్మావతి దేవి గారు ,, రేవతి , హౌసుల భాగ్యమ ,, అను బాయ్ , కిట్లు పంతులు. , పశు వుల పరమేష్ , కోక్కల చందు , మంగలి శేఖర్ , హోటల్ చిన్న. , బాపనగిరి మోహన్ , కంసాన్పల్లి శివ, నెల్లిమోహన్ ,చిలుక రమేష్, దాటి రామ్ ,,బండి గోపాల్ , సల్కంపేట మోహన్ ,బాకారం బాల్రెడ్డి, దుద్యాల శ్రీను ,పాశం సత్తెప్ప,, నీటు దస్తప్ప ,చింతకాయల శ్రీను , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జీవనశైలి వ్యాధుల నివారణకు యోగా మహా ప్రచారం

**99 రోజుల కార్యాచరణలో 34వ రోజు జీడిమెట్ల సర్కిల్‌లో ఉత్సాహంగా కార్యక్రమం**

**-కాలనీల్లో ప్రజలతో కలిసి యోగా సాధన**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర); ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో 34వ రోజు సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్‌లో జీవనశైలి సంబంధిత అంటువ్యాధులు కాని వ్యాధుల నివారణపై భారీ యోగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రుక్మిణీ ఎస్టేట్ కాలనీ, గాయత్రి నగర్ కాలనీ, సత్యం ఎన్‌క్లేవ్ కాలనీలలో కాలనీ వెల్ఫేర్ సభ్యులతో కలిసి యోగా ఆసనాలపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, జీవనశైలిలో మార్పులు తీసుకురావడం ద్వారా వ్యాధులను దూరం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని జీడిమెట్ల సర్కిల్–55 డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానికులు, కాలనీ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు.

# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం...

## సర్పంచ్ శ్రీలత రమేష్...



విజన్ ఆంధ్ర ( శంకరపట్నం ఏప్రిల్ 8) తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్రంలో కార్పొరేట్ వైద్యశాల మాదిరిగా ప్రభుత్వ వైద్యశాలలను తీర్చిదిద్దుతూ,వైద్య సేవలను అందించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ ఎగ్గని శ్రీలత రమేష్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజల ఆరోగ్య కోసం పోషకాహార సదస్సు, వీ హెచ్ ఎన్ డి సమావేశాన్ని నిర్వహించి పోషకాహారాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ శ్రీలత రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం ప్రజా ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకునే ఆర్థిక ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతం రాజేశం, వార్డు సభ్యులు హరీష్, మల్లేష్, ఏఎన్ఎం మల్లిక, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ అధ్యక్షుడుని సత్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వీరేశం



నకిరేకల్ ఏప్రిల్ 8(విజన్ ఆంధ్ర ):నకిరేకల్ మైనారిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో సత్కరించిన ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే వేముల వీరేశం , అధ్యక్షుడు మతిన్ మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి నన్ను మైనారిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేస్తున్నాను.

ఈ బాధ్యత నాకు గౌరవం మాత్రమే కాదు, ఒక పెద్ద బాధ్యత కూడా. మైనారిటీ హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం నేను నిబద్ధతతో పని చేస్తాను. మన సమాజం ఐక్యంగా ఉండాలి...

మన గళం బలంగా వినిపించాలి...

మన హక్కులు మనకే రావాలి...

యువతను ముందుకు తీసుకువస్తూ, విద్య, ఉపాధి, అభివృద్ధి వైపు దృష్టి పెట్టి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తాను.

మన అందరం కలిసికట్టుగా ముందుకు సాగితే, మన సమాజాన్ని మరింత బలంగా నిలబెట్టగలం. నాకు సహకరించిన కుల పెద్దలకు, ముఖ్య నాయకులు ఎజాస్ మరియు రఫీ కి కృతజ్ఞతలుమనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

## వాక్సినేషన్ తప్పనిసరి...

### జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిదా ...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 8) బాలికల రక్షణ ప్రభుత్వ ధ్యేయం హెచ్ పి వి వ్యాక్సినేషన్ మళ్లీ మీద 14 సంవత్సరాల నుండి15 సంవత్సరాలలోపు బాలికలకు తప్పనిసరి చేయాలని సిబ్బందిని జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా ఆదేశించారు. బుధవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ వర్గం, శంకరపట్నం మండల బ్రతక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని సాజిదాకంగా తనిఖీ చేసి వాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచన లు చేశారు. బాలికలు తప్పకుండా వ్యాక్సినేషన్ వేయించుకున్న ఆరోగ్యం గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, ఆయుష్ వైద్య డాక్టర్ సంధ్య, సూపర్వైజర్ అనిల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాసర ఆలయ అభివృద్ధికి రూ. 225 కోట్ల నిధుల మంజూరు

## - ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌కు సన్మానం



బాసర :ఏప్రిల్ 07:విజన్ ఆంధ్ర : బాసర ఆలయ అభివృద్ధికి రూ. 225 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కృషిని అభినందిస్తూ, ఆలయ పూజారులు, గ్రామస్తులు ఆయనను సన్మానించారు. ఈ నిధుల మంజూరుతో ఆలయ పరిసరాల అభివృద్ధికి మార్గం సుగమం అయింది.

బాసర ఆలయ అభివృద్ధికి రూ. 225 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కృషి అమోఘమని, ఆయన సేవలు నియోజకవర్గంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆలయ పూజారులు, గ్రామస్తులు అన్నారు. మంగళవారం భైంసాలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు.

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటనలో రూ. 225 కోట్ల నిధులతో భూమి పూజ చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారు తెలిపారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తన మనవడికి బాసరలోనే అక్షరాభ్యాసం చేయించారని, ఒకేసారి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడం హర్షదాయకమని వారు పేర్కొన్నారు. గతంలో శాసనసభలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పలు మార్లు బాసర సమస్యపై మాట్లాడారని, దాని ఫలితంగానే ఈ నిధుల మంజూరు సాధ్యమైందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ పూజారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ నిధుల మంజూరుతో బాసర ఆలయ పరిసరాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు, సుందరీకరణకు దోహదపడుతుందని, ఇది భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా మారుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## - సర్పంచ్ ర్యాకం యాదగిరి

### -చేబర్తి లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న నాయకులు



మర్కుక్, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో గంధమల్ల పద్మ మల్లేశం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి పాల్గొన్నరు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 3.వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించగా మహిళా మహిళల చేతుల్లోనే కుటుంబ ఆర్థిక స్థితిలో బాగుంటాయనే లక్ష్యంతో ప్రభుత్వ పథకాలను మహిళల పేరిటనే కేటాయిస్తున్నట్లు చెప్పారు. అలాగే కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా పంట రుణమాఫీ రైతు భరోసా. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు. 500 కే గ్యాస్ సిలిండర్. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, చాట్లపల్లి అనురాధ, కుంటకొమ్ము లక్ష్మి, బొమ్మని శ్యాంసుందర్, లింగని కనకయ్య, నాయకులు పోయిల ఆంజనేయులు, ఓంకార్, ఈశ్వర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి మోడల్ స్కూల్‌లో ఇంటర్ విద్యార్థులకు వేసవి ఇంటర్న్‌షిప్ కార్యక్రమం

## – ప్రిన్సిపాల్ జి ప్రమీల




మర్పల్లి ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఑ జూనియర్ కళాశాల, లో ఇంటర్మీడియట్ వొకేషనల్ విద్యార్థుల కోసం వేసవి కాలంలో ప్రత్యేక ఇంటర్న్షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ శ్రీమతి జి. ప్రమీల బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం మార్చి 30 నుంచి ప్రారంభమై 10 రోజులపాటు కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. వొకేషనల్ కోర్సులకు చెందిన రిటైల్ మరియు బ్యూటీ అండ్ వెల్నెస్ విభాగాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఈ ఇంటర్న్షిప్ నిర్వహిస్తున్నారు.

రిటైల్ విభాగం విద్యార్థులకు మండల కేంద్రంలోని జై భవాని క్లాత్ స్టోర్‌లో శిక్షణ ఇస్తుండగా, బ్యూటీ అండ్ వెల్నెస్ విద్యార్థులకు జగదేవి బ్యూటీ పార్లర్‌లో ప్రాక్టికల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పాఠ్యపుస్తకాల పరిజ్ఞానాన్ని మాత్రమే కాకుండా, వాస్తవ జీవిత అనుభవాన్ని కూడా పొందేలా చర్యలు తీసుకున్నట్లు ప్రిన్సిపాల్ జి ప్రమీల తెలిపారు.

రిటైల్ రంగంలో కస్టమర్ హ్యాండ్లింగ్, సేల్స్ టెక్నిక్స్, స్టోర్ నిర్వహణ వంటి అంశాలలో అవగాహన పెంపొందించుకోగా, బ్యూటీ అండ్ వెల్నెస్ విభాగంలో పార్టీ మేకప్, బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైలింగ్, థ్రెడింగ్ వంటి నైపుణ్యాలను అభ్యసించేందుకు అవకాశం కల్పిస్తున్నారని వివరించారు. ఈ విధంగా విద్యార్థుల్లో ప్రాక్టికల్ స్కిల్స్ పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు విస్తరించేందుకు దోహదం

ఈ ఇంటర్న్షిప్ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు మాత్రమే పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో వొకేషనల్ టీచర్లు గొల్ల భాగ్యలక్ష్మి, పన్నాల తిరుపతి రెడ్డి ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. అలాగే జై భవాని క్లాత్ స్టోర్ యజమానులు నీలి వెంకట్ రామ్, నీలి శ్రీకాంత్ మరియు జగదేవి బ్యూటీ పార్లర్ యజమానురాలు జగదేవి సహకారం అందిస్తున్నార నీ పేర్కొన్నారు.

## పెర్కపల్లిలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



పెర్కపల్లి, ఏప్రిల్ 8 విజన్ఆంధ్ర : బెల్లంపల్లి మండల పరిధిలోని పెర్కపల్లి గ్రామ పంచాయతీ 6వ వార్డులో డీఎంఎఫ్టీ నిధులు రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంకు ముఖ్యఅతిథులుగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ జాయింట్ కన్వీనర్ నాథరీ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ హాజరయ్యారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జరుపుల సాయి కిరణ్, ఉప సర్పంచ్ సింగతి శ్యామల, లంబాడి తండా సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్, ఉప సర్పంచ్ రంగా ప్రశాంత్, బెల్లంపల్లి నియోజకవర్గం అధికార ప్రతినిధి బత్తుల రవి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే స్టేషన్‌లో గంజాయి అక్రమ రవాణాపై ఆకస్మిక తనిఖీలు

**=మహారాష్ట్ర నుంచి వచ్చే రైళ్లపై ప్రత్యేక దృష్టి**

**=నార్కోటిక్ డాగ్‌తో ముమ్మర పరిశీలనలు**



గోదావరిఖని ఏప్రిల్-08(విజన్ ఆంధ్ర) మహారాష్ట్ర ,ఇతర ప్రాంతాల నుంచి రైల్వే మార్గం ద్వారా గంజాయి అక్రమ రవాణా జరిగే అవకాశాల నేపథ్యంలో బుధవారం రామగుండం రైల్వే స్టేషన్‌లో పోలీసులు విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ... యువత, ప్రజల ఆరోగ్యానికి హానికరమైన మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సంధ్యారాణి, నార్కోటిక్ ట్రైనింగ్ పొందిన స్నిఫర్ డాగ్, స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో, పార్సెల్ సర్వీస్ కేంద్రాల్లో, మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే రైళ్ల బోగీలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి పార్సిల్, ప్రయాణికుల బ్యాగులు, రవాణా సామగ్రిని సూక్ష్మంగా పరిశీలించారు.

మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, గంజాయి సాగు చేసే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే అనుమానితులపై సస్పెక్ట్ షీట్లు తెరిచి, వారిపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు చేపడుతున్న ఈ చర్యలు గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో కీలకంగా మారనున్నాయి.

ఈ తనిఖీలలో గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ రమేష్, అంతర్గం ఎస్ఐ వెంకట స్వామి, ఎన్టీపీసీ ఎస్ఐ లచ్చన్న,సర్కిల్ పోలీసులు,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆన్ లైన్ క్విజ్ లలో వంద సర్టిఫికేట్లు సాధించిన విద్యార్థి

**- విద్యార్థిని అభినందించిన అధ్యాపకులు**



కాటారం, ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర): నేటి యుగం ఆన్లైన్ యుగం. ప్రతి ఒక్కరూ మొబైల్ ని వాడుతున్న కాలం. చాలామంది మొబైల్ ని అనవసర విషయాలకు వాడుతుంటారు. విద్యార్థులు మొబైల్ తో గడిపే సమయాన్ని విజ్ఞానం, సృజనాత్మకత పెంపొందించేందుకు ఉపయోగ పడే విధంగా ఓ ఉపాధ్యాయుడు తీర్చిదిద్దారు. విద్యార్థులకు ఆన్ లైన్ లో నిర్వహించే వివిధ రకాలైన కోర్సులను, క్విజ్ లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బొల్లం సతీష్ పరిచయం చేశాడు. చాలామంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నప్పటికీ చీమల కౌశిక్ అనే విద్యార్థి మాత్రం ఏకంగా ఆన్లైన్ కోర్సులలో, క్విజ్ లలో కలిపి మొత్తంగా 100 సర్టిఫికెట్స్ సాధిచాడు. చీమల కౌశిక్ కాటారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి కౌశిక్ ప్రత్యేక అవసరాలు గల వైకల్యంతో పోరు సాగిస్తూ, విద్యనభ్యసిస్తున్నాడు. తన మూడవ ఏట నుండి అంతు చిక్కని వ్యాధి వల్ల వైకల్యంతో బాధపడుతున్నాడు. చదువులో చాలా చురుకైన విద్యార్థి. ఆన్లైన్ కోర్సులలో ఆసక్తి కనబరచడంతో ఉపాధ్యాయుడు బొల్లం సతీష్ వెన్నంటి ఉండి, సందేహాలను నివృత్తి చేస్తూ ప్రోత్సహించడంతో విద్యార్థి పదో తరగతి చదువుతున్న పది నెలల్లో వివిధ కోర్సులలో, క్విజ్ లలో 100 సర్టిఫికెట్స్ సాధించాడు. విద్యార్థి ఈ ఘనత సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమలింగం అభినందించారు. ఘనత సాధించిన కౌశిక్ అనే విద్యార్థి ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. విద్యార్థి నీ ఉపాధ్యాయులందరూ సత్కరించారు. .తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఇంటింటికీ చేరిన సిపిఐ - ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

**- జగద్గిరిగుట్టలో కరపత్రాల పంపిణీ**

**- నీటి, రోడ్ల సమస్యల పరిష్కారంలో పార్టీ పాత్రను వివరించిన నేతలు**




జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 8: (విజన్ ఆంధ్ర); ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతోందని జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు. ఇంటింటికీ సిపిఐ కార్యక్రమం నాలుగవ రోజు జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్‌లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ఇంటింటికీ తిరిగి పార్టీ చేపట్టిన పోరాటాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ మైసమ్మ నగర్, అంజయ్య నగర్ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను సిపిఐ ఆధ్వర్యంలో బోర్లు త్రవ్వించి పరిష్కరించామని తెలిపారు. అలాగే వీధిదీపాలు, రహదారుల అభివృద్ధి వంటి పలు సమస్యలను కూడా పార్టీ కృషితో పరిష్కరించామని చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ సిపిఐ పార్టీపై తమకు ఇప్పటికీ విశ్వాసం ఉందని, ఏ పార్టీ అధికారంలో ఉన్నా గూడు కల్పించిన చరిత్ర సిపిఐదేనని అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసే ఈ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలు, సమస్యలను పరిష్కరించేందుకు సిపిఐ కార్యకర్తలు కృషి చేస్తారని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, సహాయ కార్యదర్శి హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి, మల్లేశ్వర్, మహేందర్, వెంకటేష్, సహదేవ్ రెడ్డి, కీర్తి, కొండయ్య, నర్సయ్య, వీరాస్వామి, రాజు, సామెల్, యాదగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ఆరోగ్య సంరక్షణ చాలా ముఖ్యం - డాక్టర్ మౌనిక



కాటారం, ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర) : ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం లో భాగంగా భవిష్యత్ తరాలకు తల్లి ఆరోగ్య సంరక్షణ చాలా ముఖ్యమని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం సేఫ్ మదర్ హుడ్ డే (తల్లి ఆరోగ్య సంరక్షణ) సందర్భంగా జరిగిన సమావేశాలలో వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక మాట్లాడారు. తల్లి ఆరోగ్య సంరక్షణ లో గర్భవతులకు, బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. గర్భవతి అయిన రోజు నుండి మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వైద్యుల సూచన మేరకు మందులు వాడాలని, వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు వాడకూడదని పేర్కొన్నారు. గర్భవతి అయిన వెంటనే 12 వారాల లోపు స్థానికంగా మహిళా ఆరోగ్య కార్యకర్తల వద్ద తమ పేరును నమోదు చేయించుకోవాలని సూచించారు. వైద్యుల సూచనలు, సలహాలు తప్పకుండా పాటించాలన్నారు. ఈ వేసవి కాలంలో ఎండలో తిరగకూడదని , తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. గర్భవతులు, పాలిచ్చే పిల్లతల్లులు కూడా ఎండలో తిరగకూడదని అన్నారు. చంటి పిల్లల్ని ఎండలో తిప్పరాదనీ, ఈ వేసవిలో డిహైడ్రేషన్ అవుతుందనీ వివరించారు. పిల్లలను చల్లటి ప్రదేశంలో పడుకోబెట్టాలని కోరారు. ఓ ఆర్ ఎస్ ద్రావణానికి ఉపయోగించే పౌడర్ ప్యాకెట్లు ప్రభుత్వము సిఫారసు చేసిన వాటినే వాడాలని సూచించారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అన్ని సబ్ సెంటర్లలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందరికీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డెలివరీ అయిన తర్వాత పిల్లలకు ఇచ్చే టీకాలు క్రమం తప్పకుండా వేయించాలని వివరించారు. పిల్లలకు ఇచ్చే టీకాల విషయంలో ఏ ఏ టీకాలు, ఏ వ్యాధులు రాకుండా పనిచేస్తాయో గర్భిణీలకు , బాలింతలకు పూర్తిగా అవగాహన కల్పించారు. కాన్పు కాన్పుకి మధ్యన వ్యత్యాసం ఉండాలని, కనీసం మూడు సంవత్సరాల నిడివి ఉండాలని అన్నారు. డెలివరీ అయిన తర్వాత తప్పకుండా కుటుంబ నియంత్రణను పాటించాలనీ పేర్కొన్నారు. గర్భనిరోధకలు, కండోమ్స్, అంతరా ఇంజక్షన్ , ఛాయా, కాపర్ టి , ఎమర్జెన్సీ పిల్స్ వాడాలనీ సూచించారు. అంతరా ఇంజక్షన్ మొదటి డోసు తీసుకున్న తర్వాత తిరిగి మూడు నెలలకు రెండవ డోస్ తీసుకోవాలనీ వివరించారు. ఈ కార్యక్రమంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక తో పాటు ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ తిరుపతిరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, మహిళా హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, ఐసీడీఎస్ సూపర్వైజర్ వీణ, జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు కాపర్తి రాజు, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ జాడి శ్యామల, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, పద్మ, సమ్మక్క, లలిత, రుక్సానా, ఇమ్మానియేల్, వైద్య సిబ్బంది , పాలు గ్రామాలకు చెందిన గర్భిణీలు, బాలింతలు, ప్రజలు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని పరిశీలించిన సీపీ



బెల్లంపల్లి ఏప్రిల్ 8 విజన్ఆంధ్ర రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ కన్నెపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణ పనులను సీపీ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. భవనం పనులు పూర్తి కావడంతో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో అధికారులతో కలిసి స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ దేవయ్య, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ భాస్కర్ రావు పాల్గొన్నారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా

గాజులరామారంలో

## మెగా హెల్త్ క్యాంప్

**-పారిశుధ్య, ఎంటమాలజీ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు**

**-141 మందికి సేవలు**

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ**

గాజులరామారం, ఏప్రిల్ 7: (విజన్ ఆంధ్ర); ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో 33వ రోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాజులరామారం సర్కిల్‌లో మెగా హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులు, ఎంటమాలజీ సిబ్బందికి ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో మొత్తం 141 మంది కార్మికులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా కార్మికుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అవసరమైన సూచనలు, మందులు కూడా అందజేశారు. గాజులరామారం సర్కిల్‌కు చెందిన పారిశుధ్య కార్మికులు, ఎంటమాలజీ సిబ్బంది, అధికారులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో విజయవంతంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కాపాడటంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు.

# గడప గడపకు బీజేపీ: గాజుల రామారంలో సంకల్ప యాత్రకు శ్రీకారం

**- మోదీ ప్రభుత్వ పథకాల ప్రచారమే లక్ష్యం**

**- ఏప్రిల్ 9న కైసర్ నగర్‌లో ప్రారంభం, భారీగా కార్యకర్తలు పాల్గొనాలని పిలుపు**



గాజుల రామారం, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర):భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "గడప గడపకు బీజేపీ" కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా కీలక అడుగు పడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకుడు రావుల శేషగిరి ఆధ్వర్యంలో "సంకల్ప యాత్ర"ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే లక్ష్యంతో ఈ యాత్ర చేపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరిస్తూ, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ సంకల్ప యాత్ర ఏప్రిల్ 9వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు గాజుల రామారం డివిజన్‌లోని కైసర్ నగర్ వాగ్దేవి పాఠశాల సమీపంలో ఉన్న రేణుకా ఎల్లమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల వద్ద నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ప్రాంతీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కోరుతున్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించడం, పార్టీకి మరింత బలం చేకూర్చడం లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గాజుల రామారం ప్రాంతంలో బీజేపీకి మరింత ప్రజాభిమానాన్ని సంపాదించుకునే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# వరంగల్‌లో డి హెచ్ పి ఎస్ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల



బెల్లంపల్లి ఏప్రిల్ 7 విజన్ఆంధ్ర గా బెల్లంపల్లి పట్టణంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో డి హెచ్ పి ఎస్ రాష్ట్ర 2వ మహాసభల వాల్ పోస్టర్లను జిల్లా సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ అధ్యక్షతన విడుదల చేశారు. ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దళితులపై దాడులు పెరిగే పరిస్థితులను సృష్టించిందని, అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో సామాజిక న్యాయం దెబ్బతింటోందని, రిజర్వేషన్ల అమలులో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. దళితుల హక్కుల పరిరక్షణ కోసం కుల గణన నిర్వహించి, జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని, ప్రైవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులు, మైనారిటీలపై దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వరంగల్‌లో ఏప్రిల్ 17, 18 తేదీల్లో జరిగే డి హెచ్ పి ఎస్ రాష్ట్ర మహాసభల్లో దళిత సమస్యలపై సమగ్ర చర్చ జరిపి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆడెపు రాజమౌళి, బొంతల లక్ష్మీనారాయణ, చిప్ప నరసయ్య, డి.ఆర్. శ్రీధర్, గుండా చంద్ర మాణిక్యం, రత్నం రాజం, మేకల రాజేశం, కొంకుల రాజేష్, గోమాస గంగారం, బొల్లం సోనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాచారంలో వైభవంగా 'హనీ రైస్ ఇండస్ట్రీ' ప్రారంభం

పెన్ పహాడ్, ఏప్రిల్8( విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని మాచారం లో నూతనంగా ఏర్పాటు చేసిన 'హనీ రైస్ ఇండస్ట్రీ' బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ పరిశ్రమను టీపీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, రైస్ మిల్ ప్రొప్రైటర్ మేకపోతుల సంతోష్, గార్లపాటి రవీందర్ రెడ్డిలతో కలిసి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ప్రాంతాల్లో ఇలాంటి పరిశ్రమలు రావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన బియ్యాన్ని వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా ఈ పరిశ్రమను నెలకొల్పినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తి కేశవులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, మాజీ వైస్ ఎంపీపీ అనిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా రైస్ యూనియన్ అధ్యక్షుడు బోనాల రవీందర్, స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు సురేష్ రావు

పెన్ పహాడ్, ఏప్రిల్ 8 ( విజన్ ఆంధ్ర ) పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ, ఒక మనిషి చేసిన సేవ తరతరాల పాటు ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచిపోతుంది. దానికి సజీవ సాక్ష్యం పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్ రావు గారి పుట్టినరోజు వేడుకలు. ఒక సామాన్య మండల స్థాయి నాయకుడి కోసం గ్రామాలు ఊరేగడం, సోషల్ మీడియా షేక్ అవ్వడం వెనుక... అది కేవలం రాజకీయం కాదు, అది ఒక తండ్రి వేసిన సేవా బీజం.. నేడు కొడుకుగా పూసిన కుసుమం!

**గుండెల్ని పిండేసే గంగ్లీ తండా కన్నీటి గాథ!**

అది సుమారు కొన్ని దశాబ్దాల క్రితం.. గంగ్లీ తండాలో చుక్క నీరు దొరకని కరువు ఛాయలు. నీటి కోసం ఆ తండా ఆడబిడ్డలు సుమారు 7 కిలోమీటర్లు నడిచి వెళ్లేవారు. మండుటెండలో మైళ్ల దూరం ఆ బరువైన నీటి బిందెలను నెత్తిన మోయడం వల్ల, వారి తలలపై వెంట్రుకలు రాలిపోయి, చర్మం ఒరుసుకుపోయి రక్తపు పుండ్లు పడేవి. ఆ నెత్తుటి గాయాలను చూసి కూడా కదలని వ్యవస్థల మధ్య.. ఒకే ఒక్క మనిషి గుండె ద్రవించింది. ఆయనే సురేష్ రావు గారి తండ్రి, భుజంగరావు. తండా వాసుల కష్టాన్ని తన సొంత కష్టంగా భావించిన భుజంగరావు ప్రభుత్వం కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చులతో అక్కడ బోరింగ్ వేయించారు. ఆ తండా బిడ్డల తలలపై బిందె బరువును దించి, వారి కళ్లలో ఆనందాన్ని నింపారు. అందుకే నేటికీ ఆ గ్రామస్తులు కృతజ్ఞతతో ఆ బోరింగ్‌ను "భుజంగరావు బోరింగ్" అని పిలుచుకుంటారు. ఆ నీరు తాగిన ప్రతిసారీ ఆ తండా ప్రజలు ఆయనను దేవుడిలా తలచుకుంటారు.

**తండ్రికి తగ్గ తనయుడు.. ప్రజల పెన్నిధి!**

అటువంటి మహోన్నత తండ్రి నీడలో పెరిగిన సురేష్ రావు , నేడు అదే వారసత్వాన్ని తన ఊపిరిగా మార్చుకున్నారు. తండ్రి నేర్పిన సేవనే బాటగా మార్చుకుని, తనను నమ్మి వచ్చిన ఏ ఒక్కరినీ ఖాళీ చేతులతో పంపని 'దానకర్ణుడు' అని మండల ప్రజలు కొనియాడుతున్నారు. అందుకే ఆయన పుట్టినరోజున అభిమానులు కేవలం కేకులుకు మాత్రమే పరిమితం కాలేదు . కొన్ని గ్రామాలలో అన్నదానాలు చేశారు, నిరుపేదల కడుపు నింపారు, వస్త్ర దానాలతో ఆపన్నులను ఆదుకున్నారు.

మండలంలోని ప్రతి గ్రామంలో డీజే పాటలు, "జిందాబాద్ సురేష్ అన్న" అనే నినాదాలు మిన్నంటాయి. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ఇలా ప్రతి వేదికపై సురేష్ రావు పై ఉన్న అభిమానం సునామీలా ఎగసిపడింది. ఒక మండల స్థాయి నాయకుడి కోసం జనం ఇంతలా కదలడం చూస్తుంటే, ఆయన సంపాదించుకున్నది ఆస్తులు కాదు.. వేల గుండెల ప్రేమని అర్థమవుతోంది. వారసత్వం అంటే అధికారాన్ని పంచుకోవడం కాదు.. ఎదుటివారి కష్టాన్ని భుజాన వేసుకోవడం అని నిరూపించిన వ్యక్తి సురేష్ రావు. తండ్రి భుజంగరావు గారి ఆశయాలకు నిలువుటద్దంగా నిలుస్తూ, పేదల కన్నీళ్లు తుడుస్తున్న ఈ జననేత భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల ప్రజలు మనసారా ఆశీర్వదిస్తున్నారు.

## కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్‌కు నీలం మధు ముదిరాజ్ అభినందనలు



గజ్వేల్, 08 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 14వ వార్డు కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం మధు ముదిరాజ్ బుధవారం రోజు అభినందించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు.

## పేదవారి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

### - సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం, 08 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇంట జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గూడు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నక్కీర్త గోపాల్ బెజగామ గ్రామ సర్పంచ్, నాయిని యాదగిరి రాష్ట్ర పీసీసీ కార్యదర్శి, నరేందర్ రెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్, విరూపాక్ష శ్రీనివాస్ రెడ్డి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్, సర్దార్ ఖాన్ గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి, శ్రీనివాస్, నక్క రాములు, సర్పంచ్లు అశోక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, మల్లేశం,



కళ్యాణి ప్రశాంత్, నాయకులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బెజగామ గ్రామస్తుల కల సాకారం

### - ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం, 08 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామ ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక సహకారంతో, బెజగామ నుండి గజ్వేల్ వరకు ఏర్పాటు చేసిన నూతన ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి బుధవారం ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె రిబ్బన్ కట్ చేసి, బస్సును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి తొలి ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థుల రవాణా ఇబ్బందులను గుర్తించి, రవాణా మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి ఈ బస్సు సౌకర్యాన్ని కల్పించారన్నారు. విద్యార్థులు, రైతులు, చిరు వ్యాపారులకు ఈ బస్సు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. బస్సు సౌకర్యం కల్పించడం పై బెజగామ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి, ఆర్టీసీ అధికారులకు, ఆంక్ష రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజగామ గ్రామ సర్పంచ్ నక్కీర్త గోపాల్, నాయిని యాదగిరి రాష్ట్ర



పీసీసీ కార్యదర్శి, నరేందర్ రెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్, విరూపాక్ష శ్రీనివాస్ రెడ్డి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్, సర్దార్ ఖాన్ గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి, శ్రీనివాస్, నక్క రాములు, సమీర్, సర్పంచ్లు అశోక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, మల్లేశం, కళ్యాణి ప్రశాంత్, నాయకులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ అన్నపూర్ణకు రాష్ట్రస్థాయి పురస్కారం

### - ఘనంగా సన్మానించిన వైద్యులు, నర్సింగ్, ఇతర సిబ్బంది

గజ్వేల్, 08 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యారోగ్య శాఖలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి అందజేసే రాష్ట్రస్థాయి పురస్కారానికి సిద్దిపేట జిల్లా, గజ్వేల్ జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ మరియు ఇతర సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం తన ఒక్కరి కృషి వల్ల సాధ్యం కాలేదని, ఆసుపత్రిలోని ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, పారామెడికల్ మరియు శానిటేషన్ సిబ్బంది అంతా ఒక కుటుంబంలా కలిసి పనిచేయడం వల్లే ఈ గుర్తింపు లభించింది. ఈ అవార్డు నాపై బాధ్యతను మరింత పెంచిందన్నారు. సిద్దిపేట జిల్లాను వైద్యారోగ్య రంగంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సతీష్ హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ ప్రభాకర్,



చీఫ్ వీడియో గ్రాఫర్ విద్యాసాగర్, ఎక్స్ డిపార్ట్మెంట్ నర్సింగ్ ఆఫీసర్స్, షాహిన్, ఉమామహేశ్వరి, నజీర్ అహ్మద్ ,గౌతమ్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మెహారాజ్ భాను, ఎల్. డి కంప్యూటర్ దుర్గా ప్రసాద్, ఆరోగ్య మిత్ర సురేందర్, ఎం.ఆర్.డి. రికార్డ్ సెక్షన్ ఇంచార్జ్ సుధాకర్ థియేటర్ అసిస్టెంట్ వెంకటేష్. ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, జీవన, రచన, కనకయ్య, 108 ఈ.ఎం.టి పైలెట్స్ పరశురాములు, ఆరోగ్యం, రఘుపతి బాలయ్య, శానిటేషన్ సూపర్వైజర్ శేఖర్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

---

## ఖరీఫ్ నాటికి 150 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం.

=రైతులకు సాంకేతిక సూచనలు, నాణ్యమైన మొక్కల పంపిణీపై దృష్టి
=ఆయిల్ పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం
=జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పాలకుర్తి, ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర) : పాలకుర్తి మండలం ఈసాల తక్కలపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తరణపై బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి గ్రామంలో అదనంగా 150 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాటేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం అందించే లాభదాయక పంటగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకొని రైతులు ఈ పంటను విస్తరించాలని సూచించారు. గ్రామంలో ఇప్పటికే 150 ఎకరాల్లో సాగుకు రైతులు సిద్ధంగా ఉన్నప్పటికీ గత రెండు సంవత్సరాలుగా నాటడం జరగలేదని, ఈసారి తప్పనిసరిగా లక్ష్యాన్ని సాధించాలని పేర్కొన్నారు.

ప్రస్తుతం గ్రామంలో 210 మంది రైతులు 312 ఎకరాల్లో పత్తి సాగు



చేస్తున్నారని, ఆయిల్ పామ్ నాటిన మొదటి మూడు సంవత్సరాల్లో మధ్యంతర పంటగా పత్తి సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని రైతులకు వివరించారు.

రైతులకు తక్కువ ఖర్చుతో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు, విద్యుత్ సరఫరా, బోర్‌వెల్ల ఏర్పాటు వంటి అంశాల్లో జిల్లా పరిపాలన ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంటకు ఎకరాకు నాలుగు సంవత్సరాలపాటు సుమారు రూ.52 వేల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు.

ఈ సందర్భంగా మొదటి విడత లబ్ధిదారులైన రైతులు స్వప్న, చంద్రయ్యలకు రూ.43 వేల విలువైన చెక్కులను కలెక్టర్ అందజేశారు. పంట సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించడం, నాణ్యమైన మొక్కలను నాటడం, నీటి నిర్వహణపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.

మండల స్థాయిలో సాగు పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉర్సే షరీఫ్ సందర్భంగా ఐక్యత సందేశం

**- ముఖ్య అతిథిగా హన్మంత్ రెడ్డి**

**బాచుపల్లి దర్గాలో ఘనంగా ఉత్సవాలు**

**- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు**

**- సౌహార్దం, సోదరభావం పెంపొందించాలని పిలుపు**

బాచుపల్లి, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర); బాచుపల్లి గ్రామంలోని హజ్రత్ సయ్యద్ రహ్మతుల్లా షా ఖాద్రి (జీతే పీర్) దర్గాలో ఉర్సే షరీఫ్ ముబారక్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దర్గా ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, సాంప్రదాయ కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ ఉర్సే షరీఫ్ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్దం, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భారతదేశం అన్ని మతాలను సమానంగా గౌరవించే విశిష్ట సంస్కృతిని కలిగి ఉందని, ఇలాంటి వేడుకలు ప్రజల మధ్య సోదరభావాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. దర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దర్గా కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# చిదినేపల్లి భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక



కాటారం, ఏప్రిల్ 07 ( విజన్ ఆంధ్ర ) : కాటారం మండలంలోని చిదినేపల్లి భక్తంజనేయస్వామి ఆలయ కమిటీకి ఎన్నికలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా చెన్నూరి అశోక్, గౌరవ అధ్యక్షులుగా గొడిసెల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా జుకంటి మధు, ప్రధాన కార్యదర్శిగా చర్ల సంతోష్, కోశాధికారిగా బాసాని రాజు, ప్రచార కార్యకర్తగా బోనాల రమేష్, ముఖ్య సలహాదారులుగా జాడి శ్రీధర్, అంగడి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో ఆలయ అభివృద్ధి కి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

# మహిళపై దాడి ప్రయత్నం విఫలం

*- అప్రమత్తతతో నిందితుడిని పట్టుకున్న స్థానికులు*

*-చింతల్లో ఘటన్న మహిళకు స్వల్ప గాయాలు*

*- ప్రజల సహకారంతో నిందితుడు పోలీసుల అదుపులోకి*

జీడిమెట్ల, ఏప్రిల్ 7: (విజన్ ఆంధ్ర); జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్లో మంగళవారం ఉదయం ఓ మహిళపై ఒక వ్యక్తి దాడి చేయడానికి ప్రయత్నించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. అయితే ఘటన స్థలంలో ఉన్న స్థానిక ప్రజలు వెంటనే స్పందించి నిందితుడిని అడ్డుకుని పట్టుకున్నారు. అనంతరం ఆ వ్యక్తిని స్థానికులు పోలీసులకు అప్పగించగా, పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో మహిళకు స్వల్ప గాయాలు కావడంతో సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రజల అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

# భక్తులతో కిటకిటలాడిన హనుమాన్ ఆలయం

**మండల పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద, బీజేపీ నాయకులు**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ ప్రకాశం పంతులు నగర్లో ఉన్న హనుమాన్ ఆలయంలో మండల పూజా కార్యక్రమం మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ మరియు గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి కూడా పాల్గొని భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి బాలరాజు, కమలాకర్, పరుష శ్రీనివాస్ యాదవ్, రచ్చ చక్రధర్, శ్రీనివాస్ రెడ్డి, సాయినాథ్ నేత, గుండురావు, ఆంజనేయులు, తారా సింగ్, మంజునాథ్ తదితర ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మండల పూజల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక దర్శనాలు చేసుకుని, పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా కొనసాగింది.

# బాలల చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- సిడిపిఓ పారిజాతం**

మునగాల ఏప్రిల్08 (విజన్ ఆంధ్ర) ప్రతి ఒక్కరు బాలల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సిడిపివో పారిజాతం, బాలల పరిరక్షణ అధికారి విద్యాసాగర్ లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల పరిరక్షణ, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకు బాల్య వివాహం చేసిన వారి తల్లిదండ్రులు శిక్షకు అర్హులవుతారని, చిన్నతనంలోనే పెళ్లి కావడం వల్ల పిల్లలు శారీరకంగా మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారని, చదువుకు దూరమై బాలల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అన్నారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా అనాధ పిల్లలు వదిలివేయబడిన పిల్లల రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లలకు ఈ పథకం ద్వారా నెలకు 4 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. పిల్లలు సోషల్మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని, మీకు ఏదైన సమస్య వస్తే తల్లిదండ్రులకు, పోలీసులకు గాని హెల్ప్ 1098, 100 ఫోన్ చేయాలని తెలిపారు. సర్పంచ్ చల్లా గురవయ్య మాట్లాడుతూ బాలలకు సంబంధించిన ఎటువంటి సమస్య రాకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్లు సునీత, సుధా, షభాన, హమీదా, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డు మెంబర్లు, ఆశా వర్కర్లు, పొదుపు సంఘాల లీడర్లు, తల్లులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ ప్రజలకు అండగా కూన శ్రీశైలం గౌడ్

**- వినతుల స్వీకరణలో చురుకైన స్పందన**

**- కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం**

**- మిగిలినవాటికి ప్రభుత్వ స్థాయిలో చర్యల హామీ**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మరొకసారి ముందుకు వచ్చారు. ఈరోజు షాపూర్ నగర్లోని ఆయన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వినిపించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వ్యక్తులు ఆహ్వాన పత్రికలను అందజేయడంతో పాటు, కాలనీల్లో నెలకొన్న అంతర్గత రహదారుల దుస్థితి, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, మంచినీటి సరఫరా సమస్యలు వంటి పలు అంశాలపై వినతి పత్రాలను సమర్పించారు. వినతులను శ్రద్ధగా పరిశీలించిన కూన శ్రీశైలం గౌడ్ తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులతో సంప్రదించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం సాధిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని తమ సమస్యలను వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చురుకుదనం పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఎమ్మార్వో విజయ్ కుమార్ ను సత్కరించిన సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్

చిట్యాల ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర); చిట్యాల మండల తహసిల్దార్ గా నూతనంగా విచ్చేసి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ఎం.విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్.అనంతరము గ్రామంలోని పలు సమస్యలు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు చిన్న కాపర్తి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు వెళ్లడానికి సరైన మార్గం లేకపోవడంతో రహదారి సమస్య గురించి చర్చించడం జరిగింది. తహసిల్దార్ రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించి రహదారి సమస్యను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సోమయ్య,వలిగొండ సత్యనారాయణ,మెట్టు వెంకటేశం, ముక్కాముల యాదయ్య, అంజయ్య,పరమేష్, వెలిమినేడు పిఎసిఎస్ సెక్రటరీ బొంతల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమారూర్‌లో ఉపాధి పనుల తనిఖీ

ఏపీఓ ధనుంజయ రాజు



చిన్నంబావి, ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ చెరువు పూడికతీత పనులను మండల ఏపీఓ ధనుంజయ రాజు ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల మస్టర్ రోల్స్‌ను తనిఖీ చేయడంతో పాటు, పనుల ప్రగతిని నిశితంగా పరిశీలించారు. ఉపాధి పనులు పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరగాలని, కూలీలకు కల్పించిన వసతులలో ఎలాంటి లోపాలు ఉండకూడదని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి కూలీకి సరైన విధంగా ఉపాధి కల్పించడమే లక్ష్యమని, క్షేత్రస్థాయిలో పనులు పక్కాగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్, సీనియర్ మేట్లు అంజలమ్మ, సీతా మహాలక్ష్మి, శ్రీనివాసులు మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం సేవలను బాలింతలు, గర్భిణీలు ఉపయోగించుకోవాలి :

### – కౌన్సిలర్ షబానా అజీమ్

చిట్యాల ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర); చిట్యాల పట్టణంలో నాలుగోవ అంగన్వాడి కేంద్రంలో బుధవారం నాడు ఐసిడిఎస్ సూపర్వైజర్ నకిరేకంటి సునీత ఆధ్వర్యంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక కౌన్సిలర్ షబానా అజీమ్ పాల్గొని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్య లక్ష్మి పథకం కింద గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడి కేంద్రానికి వచ్చి పోషక విలువలతో కూడిన భోజనాన్ని తీసుకోవాల్సిందిగా తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు బలమైన పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు గల చిన్నారుల పేర్లను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కే మమత, ఆయా జలేధా, వార్డులోని గర్భిణీలు బాలింతలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిషేద చట్టం

## తల్లి శిశు సంరక్షణ పై అవగాహన సదస్సు

వెంకటాపురం ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో వైద్య ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం, తల్లి శిశు సంరక్షణ పై అవగాహన సదస్సు వెంకటాపురం మండల కేంద్రము లోని సామాజిక వైద్యశాల నందు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా ములుగు జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ పాలకుర్తి జగదీశ్వర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలకై వచ్చిన గర్భిణీ స్త్రీలకు పౌష్టకాహార విలువలు, గర్భందాల్చిన వృటి నుండి డెలివరి వరకు క్రమం తప్పకుండా వైద్యశాలకు రావాలని డాక్టర్లు సూచనలు తప్పకుండా పాటించాలని, కాన్పుల కొరకు ప్రైవేటు వైద్యశాలకు వెళ్ళి ఆర్థికంగా నష్టపోవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు వైద్యశాలల్లో లింగ నిర్ధారణ పరిక్షలు చేయించుకూడదని అలా చేస్తే చట్ట ప్రకారం శిక్షించబడతారని తెలిపారు. వైద్యశాలలోని వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి వైద్యసేవల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఇట్టి విషయంలో నిర్లక్ష్యం వనస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం వైద్యశాల సూపరింటిండెంట్ డా, మారోజు సురేష్ కుమార్, డా ప్రవీణ్, డా ప్రదీప్ డాక్టర్ శివాజి, సిబ్బంది సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ శాంతకుమారి, నర్సింగ్ ఆఫీసర్లు జి. ఉషా, పి. ఉషా, కె. వరలక్ష్మి, . నాగలక్ష్మి, . ఇందు, సూపర్ వైజర్ తులసి బాబు, సిబ్బంది నవీన్, చంద్రశేఖర్ ,బాలరాజు ఫార్మా సిస్టర్ లీలారాణి తదితరులు పాల్గన్నారు.

## రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు...

### ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన

### - తహసిల్దార్ ధ్రువకుమార్

చిలుకూరు ఏప్రిల్ 08: ( విజన్ ఆంధ్ర) : రైతులు దళాల చేతిలో మోసపోకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు సెంటర్ కు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తహసిల్దార్ ధ్రువ కుమార్ అన్నారు. బుధవారం చిలుకూరు మండలం పాలే అన్నారం గ్రామ పరిధిలోని సంఘం నందు ధాన్యం కొనుగోలు సెంటర్ ను మండల తహసీల్దార్ ధ్రువకుమార్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ముక్కపాటి నరసింహారావు, పర్సన్ ఇంచార్జి చంద్రకళ, ఏ ఇ వో వసీమ, సంఘ పరిది లో ఉన్న నారాయణపురం గ్రామ సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు, సీతల తండ గ్రామ సర్పంచ్ బానోత్ కృష్ణ, సీతారామపురం సర్పంచ్ పుల్లం శైలజ లక్ష్మీనారాయణ గ్రామ రైతులు కందుకూరి వెంకటయ్య, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్థిక సహాయం

కేశంపేట ఏప్రిల్ 9( విజన్ ఆంధ్ర ) : మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో అంతారం శివలింగం నరసమ్మ దంపతుల కుమార్తె సౌజన్య వివాహం నేడు జరుగుతున్నది. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు కేశంపేట మండల సమన్వయ కమిటీ సభ్యులు బిసా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు 13 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది రేకుల గ్రామంలో ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కందన సంతోష్ శివయ్య నాగిళ్ల ప్రేమలత యాదయ్య మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి లాలమోని చంద్రయ్య గుత్తి శేఖర్ భీమ్ రెడ్డి సుధాకర్ రెడ్డి కాజా అలీ పోలమోని శ్రీను కందిన చంద్రయ్య బచ్చయ్య శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ మున్సిపాలిటీలో కలకలం...

**. కమిషనర్ మార్పు వెనుక మాజీ కౌన్సిలర్ భర్త చక్రం?లి**

**్నకోదాడ మున్సిపాలిటీలో కలకలం రేపుతున్న 'అదృశ్య శక్తి'.**

**్నమాజీ కౌన్సిలర్ భర్త ఆధిపత్యం?... సిబ్బంది సహకారంతో అధికార వ్యవస్థపై పట్టు.**

కోదాడ, ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర): కోదాడ మున్సిపాలిటీలో పరిపాలన కంటే రాజకీయాలే పైచేయి సాధిస్తున్నాయన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. సాధారణంగా నిశ్శబ్దంగా నడవాల్సిన మున్సిపల్ వ్యవస్థ ఇప్పుడు అంతర్గత రాజకీయాల వేదికగా మారిపోయిందని స్థానిక వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ మార్పు అంశం చుట్టూ తిరుగుతున్న పరిణామాలు తీవ్ర సంచలనానికి దారితీశాయి. అధికారికంగా ఎలాంటి ప్రకటనలు లేకపోయినా, లోపల మాత్రం భారీ స్థాయిలో లాబీయింగ్ జరుగుతోందన్న చర్చ జోరందుకుంది. ఇదంతా వెనుక మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భర్త కీలక పాత్ర పోషిస్తున్నాడన్న ఆరోపణలు పరిస్థితిని మరింత వేడెక్కిస్తున్నాయి. అధికార హోదా లేకపోయినా, మున్సిపాలిటీలో కీలక నిర్ణయాలపై అతని ప్రభావం పెరుగుతోందని సమాచారం. తనకు అనుకూలంగా ఉండే అధికారిని కమిషనర్‌గా తీసుకురావడమే లక్ష్యంగా చక్రం తిప్పుతున్నాడన్న ప్రచారం స్థానికంగా హాట్‌టాపిక్‌గా మారింది. అయితే, ఈ వ్యవహారం ఇక్కడితో ఆగడం లేదు. ఆయనతో పాటు కొందరు మున్సిపల్ సిబ్బంది కూడా ఈ మార్పు కోసం గుట్టుచప్పుడు కాకుండా పన్నాగాలు పన్నుతున్నారన్న ఆరోపణలు మరింత సంచలనం సృష్టిస్తున్నాయి. ఫైళ్లను ఉద్దేశపూర్వకంగా నిలిపివేయడం, నిర్ణయాలను ఆలస్యం చేయడం, కొందరు అధికారులను ఒత్తిడికి గురిచేయడం వంటి చర్యలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా టెండర్లు, అభివృద్ధి పనులు, బిల్లుల క్లియరెన్స్ వంటి కీలక అంశాల్లో ఈ 'అదృశ్య శక్తి' ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని మున్సిపల్ వర్గాలు అంటున్నాయి. దీనివల్ల నిష్పాక్షిక పరిపాలన దెబ్బతింటోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటే, ఉన్నత స్థాయిలో కూడా ఈ వ్యవహారం కోసం లాబీయింగ్ జరుగుతోందన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. రాజకీయ అనుబంధాలను వినియోగించి నిర్ణయాలను తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితులపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. మున్సిపాలిటీ ప్రజల కోసమా... లేక కొందరి స్వార్థ ప్రయోజనాల కోసమా?" అన్న ప్రశ్నలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అభివృద్ధి పనులు నిలిచిపోవడం, సమస్యలు పరిష్కారం కాకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, అధికార వర్గాలు మాత్రం ఈ ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నాయి. మున్సిపల్ వ్యవహారాలు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని, కమిషనర్ మార్పు సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమని వివరణ ఇస్తున్నాయి. కోదాడ మున్సిపాలిటీలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు సాధారణ వ్యవహారాలుగా కనిపించడం లేదు. కనిపించని చేతులు, గోప్య లాబీయింగ్, అంతర్గత రాజకీయాలు, కలిపి పరిపాలనను కుదిపేస్తున్నాయి. నిజాలు వెలుగులోకి రావాలంటే ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఈ 'అదృశ్య రాజకీయం' మరింత విస్తరించే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



## హైటెక్ 5109 మొక్కజొన్నతో అధిక లాభాలు

**- టెరిటరీ మేనేజర్ భాస్కర్**

దౌల్తాబాద్, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) : మండలం దొమ్మాట గ్రామ శివారులో హైటెక్ 5109 మొక్కజొన్న విత్తనంపై రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొని పంట నాణ్యత, దిగుబడిని పరిశీలించారు. ఈ సందర్భంగా హైటెక్ సీడ్స్ టెరిటరీ మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ 5109 విత్తనం అధిక దిగుబడిని అందించడంలో అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. గాలివానలకు తట్టుకుని నిలబడే సామర్థ్యం ఉండటంతో పాటు కంకి చివరి వరకు గింజలు నిండుగా ఉండి బరువు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. చీడపీడలు, ఎండు తెగుళ్లకు నిరోధకత ఎక్కువగా ఉండటం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని చెప్పారు. మంచి రంగు, నాణ్యత గల గింజలు మార్కెట్లో మంచి డిమాండ్ పొందుతాయని, రైతులు సాంప్రదాయ పద్ధతులకు బదులుగా ఇలాంటి ఆధునిక విత్తనాలను ఎంచుకుంటే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు చందా రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర్ షరీఫ్ ఖ్వాజా గరీబ్ నవాజ్ దర్గా ను సందర్శించి ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్. ఎస్. ఏ .సంపత్ కుమార్

అలంపూర్ ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) : భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన రాజస్థాన్‌లో ఉన్న అజ్మీర్ షరీఫ్ ఖ్వాజా గరీబ్ నవాజ్ దర్గా ను ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్. ఎస్. ఏ .సంపత్ కుమార్ సందర్శించి చాదర్ కప్పి అల్లాహ్ ను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సిరాజ్ , శ్రీరామ్ జీ , ఇస్మాయిల్, ఇస్సాక్, ఎండి ఇస్సాక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి మెహబూబ్ పాషా, హసన్ తదితరులు ఉన్నారు.

## రెండు పడకల ఇండ్లను సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సంధ్యారాణి

మందమర్రి, ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర) మండల కేంద్రం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండు పడకల ఇళ్లను బుధవారం చైర్‌పర్సన్ గోడిశెల సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు సందర్శించారు. ప్రస్తుతం నివసిస్తున్న కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని, నివాసితులకు అవసరమైన నీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను, కనీస సౌకర్యాలు పూర్తి కాకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేసిందని విమర్శించారు. మొత్తం 231 ఇండ్లను కేటాయించగా, విద్యుత్, నీటి వసతి లేకపోవడం వల్ల ప్రస్తుతం కేవలం 10 కుటుంబాలు మాత్రమే ఉంటున్నారని, మౌలిక వసతులు కల్పిస్తేనే పేదలు సంతోషంగా ఉంటారని, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం కోరుతామని తెలిపారు.? ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ అశ్రీత్, బీఆర్ఎస్, సిపిఐ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ముల్కనూర్ బస్టాండ్‌లో ఖాళీగా ఉన్న ఆర్టీసీ అద్దె రూములపై అధికారుల నిర్లక్ష్యం

**- భాజపా మండల అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ డిమాండ్**



భీమదేవరపల్లి, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో ఉన్న ముల్కనూర్ తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ కు చెందిన బస్టాండ్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన రెండు షాపులు ఉన్నాయి. ఈ షాపుల అద్దె గడువు గత ఏడాది ఏప్రిల్ నెలలోనే ముగిసినప్పటికీ, ఇప్పటివరకు ఆర్టీసీ అధికారులు కొత్తగా టెండర్లను ఆహ్వానించలేదని భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల శాఖ మండల అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఈ బస్టాండ్ నుంచి ప్రయాణిస్తున్న నేపథ్యంలో, షాపులను అద్దెకు ఇస్తే ఆర్టీసీకి ఆదాయం పెరగడంతో పాటు ఇద్దరు నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించబడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ గ్రామ బస్టాండ్ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం పరిధిలో ఉండడం అయినా ఆర్టీసీ అధికారులు బస్టాండ్ లో ఉన్న ఈ రెండు షాపులపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో..? ఇప్పటికీ అర్థం కావడం లేదని ఇక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రెండు షాపుల వల్ల తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకి కొంత ఆదాయం కూడా లభిస్తుంది వీటిపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం స్పందించడం లేదు ఎవరికి అంతుపట్టడం లేదు

## మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చేతుల మీదుగా పుస్తెమెట్టెలు అందజేత

**- సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి నూతన వధువుకు పుస్తెమెట్టలను**

**- సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్**

**- మద్యపాన నిషేధంపై తీర్మానం**



చౌటకూర్ ఏప్రిల్ 08( విజన్ ఆంధ్ర) :-పుల్కల్ మండల కేంద్రంలో బుధవారం జరిగిన కళ్యాణ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి ఆనావాయితీగా నూతన వధువుకు పుస్తెమెట్టలను అందించారు. ఇందులో భాగంగా నంది మాణిక్‌రెడ్డి కుమార్తె మనసుకు పుస్తెమెట్టలను మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామంలో ఏ ఆడపిల్లకు పెళ్లి జరిగినా పుస్తెమెట్టలు అందించడం గొప్ప మనస్సు కావాలని అన్నారు. సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డికి ఇలాంటి అవకాశం దొరకడం దేవుడు చేసుకున్న వరమని కొనియాడారు. గ్రామంలో కొన్ని అభివృద్ధి పనులను ఇప్పటికే పూర్తి చేయడం ఆనందం కలిగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ డిసిసి అధ్యక్షుడి అధ్వర్యంలో బిజెపి నుండి కాంగ్రెస్ లో చేరికలు

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిసిసి వెడ్మ బొజ్జు పటేల్**



ఉట్నూర్, ఏప్రిల్ 08, (విజన్ ఆంధ్ర): ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో జన్నారం మండలం టీజీ పల్లి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పెర్క సంఘ మండల అధ్యక్షులు కనగంటి శివలింగు, టీజీ పల్లి ఉపసర్పంచ్ మేర విలాస్, వార్డ్ సభ్యులు కోడి యేసు, సురవ్వ, మౌనిక, రమేష్ ,లింగన్న. ఈ సందర్భంగా నిర్మల్ డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వానికి ఆకర్షితులై, అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి శు భాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులది అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల, మత, బేధాలు లేకుండా ప్రతి ఒక్కరితో కలిసి సమాజంలో ప్రజల శ్రేయస్సు కొరకు కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి చంద్రయ్య , రవి , దూట రాజేశ్వర్ , కోడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులపల్లిలో కార్మికుల మధ్య ఘర్షణ

**- ఆటపట్టింపులు వివాదానికి దారి ఒకరు కోమాలో మరొకరు రిమాండ్‌కు**

దౌల్తాబాద్, మార్చ్ 4 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో కార్మికుల మధ్య నెలకొన్న వ్యక్తిగత విభేదాలు తీవ్ర ఘర్షణకు దారితీశాయి. ఒకరు తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లగా, మరొకరిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

పోలీసుల వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ మల్లెల కృప వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కోర్నాల్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమృత్ లాల్ కూలీలుగా పనిచేస్తున్నారు. వీరిద్దరి మధ్య కొంతకాలంగా వ్యక్తిగత విభేదాలు ఉన్నట్లు సమాచారం. కోర్నాల్ తరచూ అమృత్ లాల్‌ను ఆటపట్టిస్తూ ఉండేవాడని తోటి కార్మికులు చెబుతున్నారు.

ఈ క్రమంలో సోమవారం సాయంత్రం పని సమయంలో కోర్నాల్, అమృత్ లాల్ ముఖానికి సిమెంట్ రాస్తూ అతని అంగి పట్టుకుని గుంజినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో అవమానంగా భావించిన అమృత్ లాల్ ఆగ్రహంతో అక్కడే ఉన్న పారతో కోర్నాల్ తలపై బలంగా కొట్టాడు. దాంతో కోర్నాల్‌కు తీవ్ర రక్తస్రావం జరిగి అపస్మారక స్థితిలో కుప్పకూలాడు. గాయపడిన కోర్నాల్‌ను సహచరులు సమీప ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అతను కోమాలో ఉన్నట్లు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఎస్సై గంగాధర అరుణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అమృత్ లాల్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## అటవీ భూమిని పరిశీలించిన ఆర్డీఓ చంద్రమోహన్



బద్వేలు, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) స్థానిక నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మండలం ముసలి రెడ్డి పల్లె గ్రామంలోని ప్రతిపాదిత పరిహార అటవీ భూమిని స్థానిక అటవీ శాఖ అధికారులతో కలిసి బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి, మరియు కడప అటవీ డివిజనల్ అధికారి సునీల్ సంకేత్ గరూడ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే టి రఘురామయ్య, పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి రామనాథరెడ్డి లతో కలిసి బుధవారం ఉదయం సంయుక్తంగా తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల రెవెన్యూ, సర్వే, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## మతిస్థిమితం లేని వ్యక్తిని అమ్మనాన్న ఆశ్రమం తరలించిన:సర్పంచ్ కాటం వెంకన్న

చిట్యాల ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా రాములు అనే వ్యక్తి అతనికి ఎవరూ లేక అనాధగా గ్రామంలో తిరిగేవాడు. అతనిని పరిస్థితి చూసి చలించిపోయి గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చి అమ్మానాన్న ఆశ్రమానికి తరలించడం జరిగింది. ఆయన వెంట ఉప సర్పంచ్ ఓర్సు సైదులు,పొట్లపల్లి నరసింహ,హోంగార్డు సత్తయ్య తదితరులు ఉన్నారు.



# టీఎన్జీవోస్ భీమ్ గల్ యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం

?నిజామాబాద్ ఏప్రిల్08:( విజన్ ఆంధ్ర) టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆదేశాల ప్రకారం 2026–2029 కాలపరిమితికి గాను భీమ్ గల్ యూనిట్ ఎన్నికలను ఎన్నికల అధికారి, వ్యవసాయ శాఖ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ వనమాల సుధాకర్, సహాయ ఎన్నికల అధికారి జాఫర్ హుస్సేన్ పర్యవేక్షణలో నిర్వహించారు. అసోసియేషన్ నిబంధనల ప్రకారం, అధ్యక్షుడు మరియు కార్యదర్శి పదవులతో సహా అన్ని స్థానాలకు కేవలం ఒకే ఒక నామినేషన్ సెట్ రావడంతో, భీమ్ గల్ యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

?అనంతరం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ మరియు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికంట శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. అతిథులు ఏకగ్రీవంగా ఎన్నికైన విజేతలను పూలమాలలతో సత్కరించి, అధికారిక ఎన్నికల ఫలితాల పత్రాలను అందజేశారు.

?ఈ సందర్భంగా సుమన్ కుమార్ మాట్లాడుతూ... "ఐక్యమత్యమే మహాబలం" అనే నినాదాన్ని నొక్కి చెప్పారు. ఎన్నికలు ఏకగ్రీవం కావడానికి సహకరించిన ప్రాథమిక సభ్యులను ఆయన అభినందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యూనిట్ నాయకత్వం వారితో కలిసి పనిచేయాలని, ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్



నాయకత్వంలో ఉద్యోగుల హక్కుల సాధన కోసం భవిష్యత్తులో చేపట్టే ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

?ఈ ఎన్నికల్లో ఉపాధి మరియు శిక్షణ శాఖకు చెందిన సృజన్ కుమార్ యూనిట్ అధ్యక్షుడిగా, సంక్షేమ శాఖకు చెందిన సాయి కుమార్ గౌడ్ యూనిట్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

?ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, కార్యదర్శి మారుతి, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షుడు శశాంత్ రెడ్డి, కార్యదర్శి విశాల్, జిల్లా ఉపాధ్యక్షుడు మాణిక్యం, జిల్లా ప్రచార కార్యదర్శి ప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, సునీల్, రవి మరియు భీమ్ గల్ యూనిట్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ బలోపేతానికి కార్యాచరణ -- పీసీసీ చీఫ్‌తో కూన శ్రీశైలం గౌడ్ భేటీ

- జిల్లా, డివిజన్ కమిటీలపై చర్చలు
- మున్సిపల్ ఎన్నికలపై దృష్టి
- పార్టీ శక్తివంతానికి కీలక సూచనలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8: (విజన్ ఆంధ్ర); తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గాంధీభవన్‌లో జరిగిన ఈ భేటీలో పార్టీ సంస్థాగత బలోపేతంపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఇటీవల ప్రకటించిన మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కమిటీతో పాటు త్వరలో ప్రకటించబోయే డివిజన్ కమిటీల అంశంపై ఇద్దరు నేతలు సమీక్షించారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవలసిన చర్యలపై మహేష్ కుమార్ గౌడ్ పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రత్యేకంగా రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉ



ంచుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించినట్లు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే విజయం సాధ్యం అవుతుందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ భేటీతో కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు కొత్త ఊపిరి లభించనున్నదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- -తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలి
- -రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- -ఎలిమినేడులో సురక్షిత మాతృత్వ దినోత్సవం

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర ) : గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....పూర్వకాలంలో శారీరక వ్యాయామం ఉండేదని, కానీ మారుతున్న అలవాట్లకు అనుగుణంగా శారీరక వ్యాయామం తగ్గిందని, దీనికి తోడు మానసిక ఒత్తిడి ప్రతి ఒక్కరిలో పెరగడంతో చిన్న వయస్సులోనే వాధ్యులబారిన పడటం జరుగుచున్నదని అన్నారు. నేటి సమాజంలో సంపద కన్నా ఆరోగ్యమే ముఖ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు, సరైన పోషకాహారం తీసుకుంటూ ఆశ వర్కర్ల సహాయంతో మెరుగైన వైద్య సేవలు



పొందాలని, ప్రభుత్వ ఆసుపత్రిల లో జరుగుతున్న ప్రసవాలు రంగారెడ్డి జిల్లాలో 57% ఉందని తెలిపారు. ఎక్కువ మొత్తంలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించాలని వైద్య అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక మహిళకు గర్భ నిర్ధారణ అయిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర, జిల్లాలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలతో కూడా ప్రబలుతున్న డ్రగ్స్, సంస్కృతిని గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు సూచించారు. అనంతరం ఎలిమినేడు ప్రాథమిక కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వాక్సిన్ వేసుకున్న వారికి సర్టిఫికేట్ అందచేశారు. ఈ వ్యాక్సిన్ వల్ల మహిళల్లో సాధారణంగా వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి నివారించడానికి వాడతారని తెలిపారు హెచ్పీవీ అనే వైరస్ వల్ల వచ్చే ఇతర క్యాన్సర్లను తగ్గిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యాన్ని రక్షిస్తుందని, 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు అత్యంత మంచిదని తెలిపారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమైనదని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినదని, జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జరుగుతున్న ప్రసూతి సేవలు మరియు ప్రసవానంతర సేవలు సంపూర్ణంగా అందిస్తున్నామని, జిల్లాలో మాతృ మరణాలు సంఖ్య గణనీయంగా తగ్గిందని , హెచ్ పి వి హ్యూమన్ పాపిలోమా వైరస్ అనే వ్యాక్సిన్ రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ప్రారంభించినట్లు జిల్లా వైద్యంమరియు ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా డాక్టర్ లలితా దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంద యాదమ్మ, పిడి డిఆర్డిఓ మరియు సీడీపీఓ శ్రీలత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాధిక, డాక్టర్ పూనం, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వైద్యాధికారులు డాక్టర్ మోహన్, డాక్టర్ రాజలక్ష్మి, డాక్టర్ సంతోషి, డెమో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ బి ఉద్యోగానికి ఎంపికైన పేదింటి కుసుమం అరవింద్....

## - జీఎస్టీ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం...
## - దేశవ్యాప్తంగా 10 24 ర్యాంక్...



విజన్ ఆంధ్ర ( శంకరపట్నం ఏప్రిల్ 8) : కేంద్ర ప్రభుత్వము విడుదల చేసిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఎస్ఎస్ సి ఫలితాల్లో పేద కుటుంబానికి చెందిన భూమ అరవింద్ గ్రూపు బి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన భూమ వసంత సంపత్ కుమారుడైన భూమా అరవింద్ తల్లిదండ్రులు తన కాయ కష్టం చేసి అరవిందును బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివించారు. అరవింద్ చిన్ననాటి నుండే చదువుపై మక్కువ పెంచుకొని ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పరీక్షల్లో తన ప్రతిభను కనబరిచి పోలీస్ శాఖలో ఉద్యోగానికి ఎంపికైన తను ఒక ర్యాంక్ ఉన్న ఉద్యోగమే సాధించాలనే లక్ష్యంతో2026 జనవరి 18,19 కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఎస్ఎస్ సి, గ్రాడ్యుయేషన్ లెవెల్ ఫైనల్ పోటీ పరీక్షల్లో అరవింద్ తన మేధస్సును ఉపయోగించి, పరీక్షలు రాయగా బుధవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో భారతదేశ దేశవ్యాప్తంగా 10 24 ర్యాంకు సాధించి గ్రూపు బి ఉద్యోగాల్లో జీఎస్టీ కష్టం ఇనిస్పెక్టర్ గా ఎంపికయ్యాడు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొయ్యడ పరుశు రాములు, మాజీ సర్పంచ్ గోపు విజయ్ కుమార్ రెడ్డి, గుర్రాల తిరుపతిరెడ్డి, మిత్రులు అభినందించారు.

# వెల్ జర్ల లో బంతి పూలు... రోడ్డుపై పరబోత

## -ఎవ్వరూ కొనడం లేదని రైతన్నల ఆవేదనలి
## -పభుత్వ పరంగా ఆదుకోవాలని వేడుకోలులి

షాద్ నగర్, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 8: పండించిన పంటకు సరైన ధర రాకపోతే రైతు కష్టం విలువ లేకుండా పోతుంది.ప్రస్తుతం అదే పరిస్థితి ఫరూఖ్నగర్ మండలం వెల్ జర్ల గ్రామంలో కనిపిస్తోంది.ఎర్రటి మట్టిలో ఎంతో శ్రమతో సాగు చేసిన బంతి పూలు... ఇప్పుడు రోడ్డుపై పరబోసే పరిస్థితి ఏర్పడింది.పండుగల సీజన్ కాకపోవడం, మార్కెట్లో డిమాండ్ తగ్గిపోవడం వల్ల బంతి పూలకు ధరలు పూర్తిగా పడిపోయాయి.కోతకు సిద్ధమైన పూలను బుధవారం ఉదయం హైదరాబాద్ మార్కెట్కు తీసుకెళ్లినా కొనుగోలుదారులు కనిపించకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కేవలం 5 రూపాయలకు కేజీ కూడా తీసుకోవడం లేదని తమ గోడును వెలబోసుకుంటున్నారు.చివరకు రవాణా ఖర్చులు కూడా తిరిగి రాకపోవడంతో, వెల్ జర్ల శివారులోని రహదారి పక్కన పూలను రోడ్లపై పారబోసి వెళ్లిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. పండించడానికి పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు.రోజంతా కష్టపడి సాగు చేసిన పంట ఇలా వృథా కావడం చాలా బాధగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మధ్యవర్తుల ఆధిపత్యం, సరైన మార్కెటింగ్ సౌకర్యాల లేమి కూడా ఈ సమస్యను మరింత తీవ్రము చేస్తున్నాయి.స్థానికంగా కోల్డ్ స్టోరేజ్, నేరుగా మార్కెట్కు కలుపుకునే వ్యవస్థలు ఉంటే రైతులకు కొంత ఉపశమనం కలిగే అవకాశం ఉందని రైతులు సూచిస్తున్నాయి.ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



# ఆర్టిజన్ ఉద్యోగులను విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలి

## విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు కార్మికుల సమ్మె

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 8 : తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో హుస్నాబాద్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న ఆర్టిషన్స్, అన్ మాన్డ్, సిఎస్సి , ఎస్పిఎం, స్పాట్ బిల్లర్స్ యొక్క కార్మిలకుల డిమాండ్స్ సాధన కొరకు కార్మికులందరూ బుధవారం రోజున సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ ఈ సమ్మె యొక్క ప్రధాన డిమాండ్లను వివరిస్తూ విద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలి, ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబి సర్వీసు రూల్స్ అంటే ప్రస్తుతం ఉన్న ఒఅండ్ఎం సర్వీస్ రూల్స్ అమలు చేయాలని,మరియు అన్ మాండ్ మరియు ఆర్టిజన్ కాకుండా మిగిలిన 136 మంది కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు.విద్యుత్ సంస్థలలో పని చేస్తున్న పీస్ రేట్ వర్కర్స్ కు జీవో నెంబర్ . 11 ప్రకారం వేతనాలు కల్పించాలని మరియు 2026 పీఆర్సీ వేతన సవరణ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం లో టీవిఏఈ జేఏసీ జిల్లా కో కన్వీనర్ గొర్ల కుమార్ యాదవ్,జిల్లా నాయకులు హరీష్,మరియు డివిజన్ అధ్యక్షులు కే.అశోక్, రాజేందర్,సురేందర్, వేణుగోపాల్ రెడ్డి,తాడేం సీను,మహేందర్ సత్యనారాయణ, సమ్మరాజు తదితరులు కార్మికులు పాల్గొన్నారు.



# గజ్వేల్‌లో సీఎం చిత్రపటం వివాదం

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో తప్పనిసరి -- సర్పంచ్ పత్తి నరసింహులు యాదవ్ హెచ్చరిక

మర్కుక్, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మర్కుక్ మండల పరిధిలోని దామరకుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి సమక్షంలో సీఎం చిత్రపటాన్ని కార్యాలయంలో ఏర్పాటు చేసినప్పటికీ, కొందరు బీఆర్ఎస్ నేతలు కావాలని దాన్ని తొలగించడం తీవ్రంగా ఖండించాల్సిన చర్య అని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటం ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండడం సాధారణమని పేర్కొన్నారు. అధికారిక క్యాంప్ కార్యాలయంలో సీఎం చిత్రపటాన్ని తొలగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ఈ ఘటనతో రాజకీయంగా ఉద్రిక్తత సృష్టించే ప్రయత్నం జరుగుతోందని ఆయన అన్నారు.

కావాలని గజ్వేల్ బంద్‌కు పిలుపునివ్వడం సిగ్గుచేటని వ్యాఖ్యానించిన



పత్తి నర్సింలు యాదవ్, ప్రజల్లో అసత్య ప్రచారం చేస్తూ రాజకీయ లాభం పొందాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని అవమానించే విధంగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ తరఫున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవి విజయ రమేష్ మాజీ సర్పంచ్ పత్తి స్వప్న వెంకటేష్ యాదవ్ వార్డ్ మెంబర్లు రాజబోయిన రమేష్ యాదవ్ కార్యకర్తలు నాలెపల్లి పరమేష్, మాధురి బాలరాజ్, జిట్టా బాలచంద్రం, పత్తి భాను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో మున్సిపల్ కమిషనర్ పర్యటన

బెల్లంపల్లి, ఏప్రిల్ 8 విజన్ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 15వ వార్డు టేకులబస్తిలో మున్సిపల్ కమిషనర్ సంపత్ బుధవారం పర్యటించారు. వార్డులో పదేళ్లుగా కొనసాగుతున్న సమస్యలను కౌన్సిలర్ చింతల వసంత కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.

డ్రైనేజీ పూడిక తొలగింపు, స్లమ్ ఏరియాలో రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపు, సీసీ రోడ్లు, మురికి కాలువలు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. తాగునీటి పైప్‌లైన్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇంటింటా నల్లా కనెక్షన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

దీనిపై స్పందించిన కమిషనర్ సంపత్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపుపై ఎలక్ట్రికల్ ఇంజనీర్‌తో చర్చిస్తామని తెలిపారు. వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ద్వారా జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపనున్నట్లు చెప్పారు.

ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా ఆటో ట్రాలీలో వేయాలని సూచిస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్, సిబ్బంది ఇంద్రపాల్, రామస్వామి పాల్గొన్నారు.

# లిఆరోగ్య లక్ష్మి కమిటీ తొలి సమావేశంలి

అనంతగిరి, ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర): శుభ్రత వంటి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల పరిధిలోని పాలవరం గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ అన్నారు. మంగళవారం గ్రామంలోని అంగనవాడి కేంద్రంలో బుధవారం ఆరోగ్య లక్ష్మి కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారుల పోషణపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ , అంగనవాడి కేంద్రంలో అందిస్తున్న పోషకాహార నాణ్యత, సమయానికి పంపిణీ, శుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

అధికారులు గర్భిణీలు,బాలింతలు నిరంతరం అంగనవాడి సేవలను వినియోగించుకోవాలని సూచిస్తూ, పిల్లల ఆరోగ్యం మరియు పోషణపై తల్లిదండ్రులు మరింత శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అంగనవాడి టీచర్ సైదమ్మ, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# టీజీఎస్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ డిపో కమిటీ సమావేశం

## - ఈడిని సత్కరించిన యూనియన్ సభ్యులు.



కోదాడ, ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర): టీజీఎస్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ డిపో కమిటీ సమావేశం స్థానిక సిపిఐ భవన్లో బుధవారం నిర్వహించుకోవడం జరిగినది. అనంతరం కార్మికుల సంక్షేమం కోసం ఈడి కుషర్ షఖాన్ ని కోదాడ డిపో మేనేజర్ కార్యాలయంలో టిజిఎస్ ఆర్టిసి కోదాడ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ వారు కోదాడ డిపోలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఆర్ఎం జాన్ రెడ్డి, రీజనల్ అధ్యక్ష,కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు,కోదాడ డిపో కమిటీ సభ్యులు కేవి రత్నం, అంజలి, రాంబాబు, రాంమూర్తి, సంజయ్ గాంధీ, జ్యోతి, భాగ్యారావు, శ్రీను, పెయింటర్ శ్రీను, భిక్య, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసే వరకు

# పోరాటం కొనసాగిస్తాం..

## భగత్ సింగ్,బట్ కేశ్వర్ దత్‌ల స్ఫూర్తితో పోరాడుదాం..

## ఇల్లెందులో ఐఎఫ్టియు ప్రతిజ్ఞ..

ఇల్లందు, ఏప్రిల్ 8(విజన్ ఆంధ్ర)కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏప్రిల్ 8న ప్రతిజ్ఞ దినంగా పాటించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టి యు)జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఇల్లెందు బుగ్గవాగు సమీపంలోని భగత్ సింగ్ సెంటర్లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలిపి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, రాష్ట్ర సహాయకార్యదర్శి ఎం.డి.రాసుద్దీన్ మాట్లాడుతూ 1929 ఏప్రిల్ 8న బ్రిటిష్ పార్లమెంటులో షహీద్ భగత్ సింగ్,బట్కేశ్వర్ దత్తులు పొగబాంబులు వేశారని,బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశంలో కార్మిక పోరాటాలను, ప్రజాపోరాటాలను అణిచివేసేందుకు నిర్బంధ చట్టాలను ప్రవేశపెట్టిన సందర్భంగా బాంబులను విసిరి బ్రిటిష్ వారిని గడగడలాడించారని అన్నారు.నేడు దేశంలో నరేంద్ర మోడీ సర్కార్ పిడికెడు మంది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం,పెట్టుబడిదారుల సంపద పెంపు కోసం 50కోట్లమంది కార్మికుల రక్త మాంసాలను దోచి పెట్టేందుకు 29కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారని విమర్శించారు.కామ్రేడ్స్ షహీద్ భగత్ సింగ్, బట్కేశ్వర్ దత్తుల స్ఫూర్తితో కార్మికవర్గం లేబర్ కోడ్ లను రద్దుచేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్,నరాటి వెంకన్న,రామిశెట్టి నరసింహారావు, తొగర సామెల్,పల్లి సుధాకర్,బి.లాలు తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యవంత తెలంగాణలో అంగన్ వాడీలు కీలక పాత్ర పోషించాలి

## -- ఎంపి డాక్టర్ కడియం కావ్య

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 08, (విజన్ ఆంధ్ర) : ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అంగన్ వాడీలు అత్యంత కీలక పాత్ర పోషించాలని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లపై ఉన్న పేపర్ వర్క్ భారాన్ని తగ్గిస్తూ స్మార్ట్‌ఫోన్లు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమని అన్నారు. తల్లి శిశు సంక్షేమంలో అంగన్వాడి కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. చిన్నారుల పోషణ, ఆరోగ్యం, ప్రాథమిక విద్యలో అంగన్వాడి టీచర్లు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. పిల్లల మానసిక స్థితిని గుర్తించడం, వారి అభివృద్ధిని పర్యవేక్షించడం కూడా అంగన్వాడి సిబ్బంది బాధ్యతలో భాగమని తెలిపారు. ఆటిజం వంటి సమస్యలను ముందుగానే గుర్తించడం ద్వారా వారికి సరైన వైద్యం అందించవచ్చని, ఇందులో అంగన్వాడి టీచర్ల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అంగన్వాడీల పాత్ర కీలకమైందని అన్నారు. అత్యధిక పోషక విలువలు ఉన్న బాలామృతం అందిస్తున్నట్లు తెలిపారు. చాలా అంగన్వాడీ కేంద్రాలకు స్వంత భవనాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలో 349 అంగన్వాడీ సెంటర్లు, అందులో జనగామ జిల్లా పరిధిలో 245 కేంద్రాలు, హన్మకొండ జిల్లా పరిధిలో 104 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. అందులో ఏ విధమైన సదుపాయాలు లేకుండా అద్దె భవనాలలో 108 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, హన్మకొండ, జనగామ డిడబ్ల్యుఓలు విశ్వజ, కోదండరాం, తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కౌన్సిలర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు బాటలు

## -- కుత్బుల్లాపూర్‌లో కొత్త క్యాంటీన్ ప్రారంభం

## -తక్కువ ధరలకు నాణ్యమైన భోజనం , మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యం , సుచిత్రలో ఘనంగా ప్రారంభోత్సవం



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుచిత్రలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధిస్తే కుటుంబాలు, సమాజం మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. సాధారణ ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన భోజనం అందించడమే కాకుండా, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ క్యాంటీన్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల స్వయం ఉపాధికి ఇది ఒక ప్రాముఖ్యమైన వేదికగా నిలుస్తుందని, సమాజంలో మహిళల పాత్రను మరింత బలపరచే దిశగా ఈ కార్యక్రమం ముందడుగుగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రజలకు సేవ చేయడం, బలహీన వర్గాలను ఆదుకోవడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాముని శ్రవణ్ ముదిరాజ్, బేకు శ్రీనివాస్, లక్ష్మీ చౌదరి, మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, రంగయ్య, బాలప్ప, సుజాత యాదవ్, నాగ, రేవతి, మాధురి, కూన చింటూ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయవంతం చేశారు. మొత్తంగా, మహిళా అభివృద్ధి, ప్రజా సేవల పట్ల కాంగ్రెస్ పార్టీ కట్టుబాటును ఈ కార్యక్రమం మరోసారి స్పష్టంచేసింది.

# వంగర మహిళా పాల డైరీ సంఘ భవనానికి భూమి పూజ

భీమదేవరపల్లి ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) వంగర గ్రామంలో వంగర మహిళా పాల డైరీ--2 సంఘం సొంత భవన నిర్మాణానికి బుధవారం రోజు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగర గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ పాల్గొన్నారు

ఈ సందర్భంగా వంగర గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళల ఆర్థికాభివృద్ధికి మహిళా పాల డైరీ సంఘాలు ఎంతో ముఖ్యమని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడేందుకు ఇలాంటి సంఘాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళా పాల డైరీ సంఘానికి సొంత భవనం నిర్మాణం కావడం గ్రామ అభివృద్ధికి ఒక మంచి అడుగుగా నిలుస్తుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లాల రమేష్, వార్డ్ సభ్యులు మారం సతీష్, గజ్జల రమేష్, సూపర్వైజర్ వసంత, మహిళా పాల డైరీ సంఘం కార్యవర్గ సభ్యులు కాల్వ సునీత, గౌరవేణి భాగ్య, ఆషాడపు లక్ష్మి, నీలం శోభ, మరి రాజమ్మ, బల్ల లావణ్య, బల్ల శ్రీదేవి, ఘనకులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

అలాగే గ్రామస్తులు కాల్వ సంపత్, వెంగళ నారాయణ, ఏనుక శ్రీనివాస్, నల్లగోని రమేష్, నీలం బిక్షపతి, మర్రి రవి, మర్రి దొడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం నర్సరీ పనులలో ఫేస్ అథేటికేషన్ యాప్ ను పరిశీలించిన ఎంపీడీవో జి.భాస్కర్



అలంపూర్ ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో ఎంపీడీవో జి .భాస్కర్ బుధవారం ఉపాధి హామీ పథకం నర్సరీ పనులలో ఫేస్ అథేటికేషన్ యాప్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నూతన ఇల్లు ప్రారంభోత్సవములో పాల్గొన్న అయిజ కాంగ్రెస్ పార్టీ నాయకులు

అలంపూర్ ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) : ఏఐసీసీ కార్యదర్శి చతిస్గడ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఐజ మున్సిపాలిటీలో 9వ వార్డు నందు మాల కవిత సురేష్ ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, 9వార్డు ఇంచార్జ్ శైలజ పాల్గొని రిబ్బన్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి,చిన్ని కృష్ణ ,11 వార్డు ఇంచార్జ్ సునీత బసవరాజ్, 18 వ వార్డు ఇంచార్జ్ శైలజ, డాన్ వీరన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘు గౌడ్, మాల మల్లికార్జున్,శివరామరాజు , రామంజి, పైనపల్లి రాముడు,కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ డి సూర్యచంద్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

## బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట శేషయ్య



పోరుమామిళ్ల ,ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) పోరుమామిళ్ల పంచాయతీలో పారిశుధ్యం మెరుగుకు సిబ్బంది అధికారులు సమిష్టిగా కష్టపడాలని బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట శేషయ్య పేర్కొన్నారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయం పరిధిలోని శ్రీ శక్తి భవన్లో పోరుమామిళ్ల పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో నిధులను పారదర్శకంగా ఖర్చు చేయడంతో పాటు తాగునీరు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తమకు కేటాయించిన ప్రాంతాల్లో పారిశుద్ధ్యం విధుల్లో తప్పక పాల్గొనాలని చెప్పారు. సచివాలయ పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వీరిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పనిచేయని వారికి జీతాలు నిలిపివేయాలని ఆదేశించారు. ప్రతిరోజు నిరంతర పర్యవేక్షణ చేస్తూ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. క్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో, పోరుమామిళ్ల పిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అనుబంధ శాఖల సమన్వయం కీలకం

కడప,ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) : కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయిలో ప్రకృతి వ్యవసాయంపై అనుబంధ శాఖల అధికారులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (జీణూ) శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంపై అన్ని శాఖల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపించి, రైతుల వరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను సమర్థవంతంగా తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో, రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించి, మెరుగైన దిగుబడులు సాధించే విధంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

అలాగే, మండలాల వారీగా పంటల సరళి సిద్ధం చేసుకుని, సంవత్సరాంతం ఏ పంటలు సాగు చేయాలో ప్రణాళికాబద్ధంగా రూపొందించాలని సూచించారు. తదుపరి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ఎస్.వి. ప్రవీణ్ మాట్లాడుతూ, గత రోజు నిర్వహించిన సెషన్లపై సమీక్ష ఇవ్వడంతో పాటు జిల్లాలో వివిధ పంటలలో వినూత్నంగా అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుత సంవత్సరంలో అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. అలాగే, ఎల్-నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో తగిన జాగ్రత్తలు తీసుకొని, వాతావరణానుకూల పంటలను ఎంపిక చేసి, సంవత్సరం పొడవునా పంటలు ఉండే విధంగా ప్రణాళిక రూపొందించి రైతుల స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ణణూ,ాణూ,ూ, నూ, ాూవీ, జజ, ణనూ, ణూూ, ాణ-ాుహీూ, ాణ-ణ=ణూ, ాూజచీఖీ సిబ్బంది పాల్గొన్నారు

# చివరి ఆయకట్టుకు సాగునీరు అందించడమే మా లక్ష్యం:

## -ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



పెన్‌పహాడ్, ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర ) : మండలంలోని రైతన్నల సాగునీటి కష్టాలను తీర్చి, చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దుపహాడ్,వివిధ గ్రామాల్లో ఎన్ఎస్పి (చీూ), ఎస్సారెస్పీ (ా=ూ) రాష్ట్ర, జిల్లా అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాగునీటి సరఫరాలోని సాధ్యసాధ్యాలను పరిశీలించినట్లు తెలిపారు. ఎల్ 27 (ా27) లిఫ్ట్ వద్ద మొత్తం 5 మోటార్ల సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం 3 మోటార్లు మాత్రమే వాడుకలో ఉన్నాయని, దీని ద్వారా 6000 ఎకరాలకు సాగునీరు అందుతోందని వివరించారు. మిగిలిన రెండు పంపులను కూడా అందుబాటులోకి తెచ్చి 5 పంపుల ద్వారా నీటిని సరఫరా చేసే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు.

అలాగే, ఎల్ 27 డ్రాఫ్ట్ పాయింట్ నుండి రావి చెరువు వరకు ఉన్న 4 కిలోమీటర్ల పరిధిలోని వాగుల ద్వారా నీటిని పంపించే వెసులుబాటును అధికారులు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రామచంద్రపురం వద్ద నూతనంగా లిఫ్ట్ ఏర్పాటు చేస్తే, 5 కిలోమీటర్ల కాలువ ద్వారా సుమారు 10,000 ఎకరాలకు సాగునీరు అందించవచ్చనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. "రైతన్నలకు సాగునీరు అందించే బాధ్యత మాది" అని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, పోతు భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్థి కేశయ్య, అనిరెడ్డి వెంకట్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ మల్లు రవి అభిమాని యాదయ్య జన్మదిన వేడుక

తెలకపల్లి, ఏప్రిల్ 8( విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోబుధవారం సాయంత్రం ఎంపీ మల్లు రవి వీరాభిమాని సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిళ్ళపల్లి యాదయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి పాల్గొని కేక్ కట్ చేశారు యాదయ్యకు సన్మానం చేసి, స్వీటు తినిపించి అయనకు ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హెల్త్ క్యాంప్ కు విశేష స్పందన

కడప,ఏప్రిల్ 8 : (విజన్ ఆంధ్ర) జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య క్షేమం కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు రోజుల ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్‌కు మొదటి రోజు విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక చొరవతో. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కడప రిమ్స్ ప్రాంగణంలోని కేన్సర్ బ్లాకు వద్ద ఏర్పాటు చేసిన రెండు రోజుల జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరానికి జిల్లాలోని అన్నిప్రాంతాల నుండి మీడియా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. అందులో భాగంగా దాదాపు 150 మందికి పైగా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు సమగ్ర వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య పరిస్థితిపై అవగాహన పొందారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, వంటి వైద్య విభాగాలకు సంబంధించి ప్రత్యేక వైద్య నిపుణులు జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు వైద్యసేవలు అందించారు. మహిళల కోసం గైనకాలజీ పరీక్షలు, పిల్లల కోసం పీడియాట్రిక్ సేవలు కూడా ప్రత్యేకంగా నిర్వహించారు.

అదనంగా కంప్లీట్ బ్లడ్ కౌంట్ (సీబీసీ), మూత్ర పరీక్షలు, రక్తంలో చక్కెర స్థాయిలు, కిడ్నీ, లివర్ ఫంక్షన్ టెస్టులు, థైరాయిడ్, విటమిన్ డి, విటమిన్ బి12, కొలెస్ట్రాల్,ఈసీజీ పరీక్షల వంటి మొత్తం 19 రకాల టెస్టులు నిర్వహించారు. అవసరాన్ని బట్టి ఎంఆర్ఐ, సిటి స్కాన్, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్, 2డి ఎకో పరీక్షలు కూడా చేశారు. వైద్య పరిశీలనలో అవసరం అయిన వారికి అందుబాటులో లేని పరీక్షలను ప్రయివేటు ల్యాబ్ ల లో కూడా చేయించేలా రెఫర్ చేశారు. పరీక్షల ఫలితాల ఆధారంగా స్పెషలిస్టులు వ్యక్తిగత ఆరోగ్య సూచనలు,అవసరమైన చికిత్సలను మరుసటి రోజు పూర్తిస్థాయిలో అందించ నున్నారు. కాగా. జర్నలిస్టుల ప్రత్యేక వైద్య సేవలకు, సదుపాయాలకు ఎలాంటి అంతరాయం లేకుండా రిమ్స్, జిహెచ్‌హెచ్ పరిపాలన అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేశారు. అవసరమైన వారికి మందులను సైతం ఉచితంగా అందజేశారు. కాగా జర్నలిస్టులు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన 2 రోజుల వైద్య సేవలను ప్రశంసిస్తూ, తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపేందుకు ఈ శిబిరం ఎంతో ఉపయోగ పడిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగించాలనే భావనను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రిమ్స్ జిజిహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ఆర్ఎంవో డాక్టర్ శ్రీనివాసులు, ఐ డపి ఆర్ ఎడి పద్మజ, వివిధ విభాగాల అధిపతులు, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 8,9 తేదీలలో నిర్వహించిన రక్త పరీక్షలకు సంబంధించిన రిపోర్టులు వచ్చిన జర్నలిస్టులకు ఏప్రిల్ 10వ తేదీ ఉ. 9 గంటల నుండి మ.01 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉండి తగిన సలహాలు సూచనలు ఇస్తారు.

ఇంకా మిగిలిపోయిన జర్నలిస్టులు క్రింది సూచించిన లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్న మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.



## విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగుల
# సమ్మె ప్రారంభం

**- జేఏసీ జిల్లా చైర్మన్ శివప్రసాద్**

గద్వాల ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ శివప్రసాద్ తెలిపారు.

తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టిసన్ ఉద్యోగులు తమ విధులను బహిష్కరించి బుధవారం పట్టణంలోని డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ముందు సమ్మె చేపట్టారు. ఆర్టిసన్ ఉద్యోగులకు తక్షణమే ఏపీ ఎస్ ఇబీ రూల్స్ వర్తింపజేసి, విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని, 04-12-2016 నుండి మిగిలిపోయిన కార్మికులను ఆర్టిసన్లు గా గుర్తించాలని,పీసురేటు కార్మికులకు 30 రోజుల పని దినాలను కల్పించి జీవో. నెం.11 ప్రకారం వేతనాలు అమలు చేసి తమ డిమాండ్లను పరిష్కరించే వరకు తమ సమ్మె కొనసాగుతుందని జిల్లా చైర్మన్ శివప్రసాద్ తెలిపారు.

పలు దఫాలుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ధర్నాలు నిర్వహించిన కూడా విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం తమ నాయకులతో చర్చలు జరువకుండా డిమాండ్లను పరిష్కరించకపోవడంతో ఈరోజు ఆర్టిసన్ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. విద్యుత్ యాజమాన్యం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందని జేసీ జిల్లా కో చైర్మన్ రాజు, కన్వీనర్ రఫీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాముడు, జిల్లా ఆర్టిసన్ జేసీ నాయకులు రామకృష్ణ,అనంత్ రెడ్డి, సతీష్, చందు, కుమార్, మద్దిలేటి, వాజీద్, లోకేష్, కొండల్, నరేంద్ర, రాఘవేంద్ర తో పాటు అధిక సంఖ్యలో ఆర్టిసన్ కార్మికులు పాల్గొన్నారు.

# కలివేరు బస్టాండ్‌ను పునరుద్ధరించండి

**అధికారులకు బీజేపీ డిమాండ్**

చర్ల, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర): మండలంలోని కలివేరు గ్రామపంచాయతీ లో భారతీయ జనతా పార్టీ చేపట్టిన 'గ్రామ సందర్శన' కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కమిటీ ప్రతినిధులు కలివేరు గ్రామంలో పర్యటించారు. ప్రజల ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన నాయకులు, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు.

నిరుపయోగంగా బస్టాండ్ మారిందని ఎండలో ప్రయాణికుల అవస్థలు పడుతున్నారు అని

కలివేరు తోగుల వద్ద ఉన్న ఆర్టీసి బస్టాండ్ ప్రస్తుతం ఆక్రమణకు గురై, నిరుపయోగంగా మారిందని బీజేపీ మండల అధ్యక్షులు నూప రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి కావడంతో ప్రయాణికులకు కనీస నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. బస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఎండ తీవ్రతకు తట్టుకోలేక చెట్ల కింద, పక్కనే ఉన్న దుకాణాల్లో తలదాచుకుంటున్నారని, అక్కడ కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదని ఆయన విమర్శించారు.

దుమ్ముతో గ్రామస్తుల బేజారు అవుతున్నారని కలివేరు తోగుల నుండి జంగాలపల్లి వెళ్లే రహదారిపై వాహనాల రాకపోకల వల్ల విపరీతంగా దుమ్ము లేస్తోందని, దీనివల్ల గ్రామస్తులు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే ఈ రహదారిపై వాటర్ ట్యాంకర్లతో నీళ్లు చల్లించి దుమ్ము నివారించాలని డిమాండ్ చేశారు, గ్రామంలోని ఈ సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శికి బీజేపీ నాయకులు దరఖాస్తు సమర్పించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబా ఫహీం, ఎంపీటీసీ ఇంచార్జి సరియం ధర్మరాజు, కార్యదర్శి చింతూరి విశ్వనాధం, మాజీ బీసీ మోర్చా నాయకులు వెంబడి హరినాథ్, నాయకులు పర్సిక వినయ్, బోడిక సందీప్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గ్రామా ప్రజలకు తప్పని తిప్పలు

**బోర్డులకే పరిమితమైన గిరిజన రహదారులు**

**ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని 'ప్రధాని మంత్రి గ్రామ సడక్ యోజన' పనులు!**





చర్ల , ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర): గిరిజన అటవీ ప్రాంతాల్లోని గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు పనులు కేవలం 'బోర్డులకే' పరిమితమవుతున్నాయి. చర్ల మండలంలో రూ. కోట్లు వెచ్చించి చేపట్టిన ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (పిఎంజిఎస్ వై) పనులు నత్తనడకన సాగుతుండటంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

-ఈపాటికి పూర్తి కావలసిన రోడ్డు క్షేత్రస్థాయిలో అసంపూర్తి

చర్ల మండలంలోని లెనిన్ కాలనీ నుండి కందిపాడు వరకు దాదాపు 2.30 కిలోమీటర్ల మేర బి.టి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీని కోసం సుమారు రూ. 207.01 లక్షల భారీ వ్యయంతో నిధులు తో నిర్మాణ పనులు చేపట్టాలని. శిలాఫలకంపై ఉన్న వివరాల ప్రకారం పని ప్రారంభ తేదీ ప్రకారం 6 జనవరి 2023 కాగా పూర్తి కావాల్సిన తేదీ 5 మే 2023 అంటే, ఆ ఏడాది లోనే పూర్తి కావాల్సిన ఈ రోడ్డ పనులు నేటికీ పూర్తికాకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు, గడువు ముగిసి ఏళ్లు గడుస్తున్నా అధికారులు, కాంట్రాక్టర్లు మాత్రం ఈ దిశగా దృష్టి సారించడం లేదని గిరిజన ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే సదరు కాంట్రాక్టర్లు మాత్రం బిల్లులు రాకపోవడంతో ముందుకు రావడం లేదని , ప్రభుత్వం కూడా ఈ మధ్య కాలంలోనే రోడ్ నిర్మాణ సంబంధిత నిధులు మంజూరు చేస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు

-గిరిజన వాడల్లో కష్టాల ప్రయాణం

అటవీ ప్రాంతంలోని అట్టడుగు గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థను అందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం మారడం లేదు, వర్షాకాలంలో ఈ దారి బురదమయంగా మారి అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు కూడా రాలేని పరిస్థితి నెలకొంటోంది,

అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

రోడ్డు నిర్మాణానికి సంబంధించిన పూర్తి సాంకేతిక వివరాలతో కూడిన బోర్డును మైదానంలో ఏర్పాటు చేసినా, పనుల్లో మాత్రం పురోగతి లేకపోవడం విడ్డూరంగా ఉంది. భద్రాచలం డివిజన్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ పనులు నిలిచిపోయాయని గిరిజన సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, నిలిచిపోయిన లెనిన్ కాలనీ కందిపాడు రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసి, తమ కష్టాలు తీర్చాలని గిరిజన గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# చర్లలో క్రికెట్ సందడి:

## క్వార్టర్ ఫైనల్‌కు చేరిన టీ-10 పోరు!

### నాలుగు రాష్ట్రాల నుంచి క్రీడాకారులు రాక

చర్ల, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర): స్థానిక గడికోట క్రీడా ప్రాంగణంలో యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీ-10 అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. పలు రాష్ట్రాల జట్లు హోరాహోరీగా తలపడుతున్న ఈ టోర్నమెంట్ ప్రస్తుతం నిర్ణయాత్మకమైన క్వార్టర్ ఫైనల్ దశకు చేరుకుంది.

హోరాహోరీగా సాగుతున్న పోటీలు వీక్షకుల కనివి చూస్తున్నాయి

ఈ టోర్నమెంట్‌లో తమ ప్రతిభను చాటుకోవడానికి నాలుగు రాష్ట్రాల నుంచి జట్లు తరలివచ్చాయి,

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,ఛత్తీస్‌గఢ్

కర్ణాటక,పలు రాష్ట్రాల నుంచి వచ్చిన మేటి ఆటగాళ్లు తమ బ్యాటింగ్, బౌలింగ్ నైపుణ్యంతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రతి మ్యాచ్ నువ్వా-నేనా అన్నట్లు సాగుతుండటంతో స్థానిక క్రీడాభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆటగాళ్లను ఉత్సాహపరుస్తున్నారు,

ప్రత్యేక ఆకర్షణగా ఐ ఎస్ పి ఎల్ ప్లేయర్లు నిలిచారు ఈ టోర్నమెంట్‌కు మరో ప్రధాన ఆకర్షణ వచ్చి చేరింది. సెమీ ఫైనల్ మరియు ఫైనల్ మ్యాచ్‌లలో ప్రముఖ (ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్) ప్లేయర్లు బరిలోకి దిగనున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆటగాళ్లు చర్ల గడికోట మైదానంలో మెరవనుండటంతో క్రీడాకారుల్లోనూ, యువతలోనూ మరింత ఆసక్తి నెలకొంది. గ్రామంలో క్రికెట్ పండుగ వాతావరణం కనిపిస్తోంది, యువత సమన్వయంతో పోటీలను ఎంతో క్రమశిక్షణతో, విజయవంతంగా నిర్వహిస్తున్నారు. క్వార్టర్ ఫైనల్స్‌లో గెలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. విజేత ఎవరన్నది మరికొద్ది రోజుల్లో తేలనుంది.

## తెలంగాణ జాగృతి స్టేట్ సోషల్ మీడియా సభ్యుడి కుటుంబాన్ని పరామర్శించిన కవిత

ఈ సందర్భంగా నందిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కవిత, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కవిత, రాష్ట్ర రాజకీయాల్లో చోటుచేసుకోబోతున్న పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో, ప్రజల ఆకాంక్షల మేరకు ఒక కొత్త రాజకీయ శక్తిగా అవతరించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేవలం అధికారం కోసమే కాకుండా, సామాజిక తెలంగాణ లక్ష్యంగా తమ ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా తమ పార్టీ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఏప్రిల్ 25న జరగబోయే ఈ కీలక ప్రకటన తెలంగాణ రాజకీయాల్లో ఒక కొత్త మలుపు కానుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జాగృతి నాయకులు, సుదర్శన్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.